# జీవనోపాధులు

... భవితవ్యం

ఫిబ్రవరి 2016





# చిన్న పశుగణం

(కోళ్ళు, బాతులు, మేకలు, గొర్రెలు, పందులు మొ.వి)





విలువ గొలుసు నైపుణ్యాలు ?

**లీ**ప్ దినోత్సవ శుభాకాంక్షలు! మనోహరన్‌ను స్మరించుకుందాం!

పేదరికం నుంచి విముక్తి?

పేదల జీవనోపాధిలో పాలిచ్చే జంతువులతో పాటు చిన్న పశుగణం ఒక ముఖ్యపాత్రను పోషిస్తుంది. సగటున ఒక కుటుంబానికి ఉన్న జంతువులు తక్కువే అయినప్పటికీ, మొత్తం దేశవ్యాప్తంగా చూసినప్పుడు వాటి సంఖ్య చాలా ఎక్కువ. అనేక భిన్నమైన జంతువులు జీవనోపాధుల్లో భాగంగా ఉన్నప్పటికీ, గేదెలు/ఆవులు, మేకలు/గొర్రెలు, కోళ్లు, బాతులు, పందులు, ఒంటెలు మొదలైనవి ప్రధానమైనవి. అయితే వీటి ఉత్పాదకత ఎక్కువగా ఉండడం లేదు. ప్రస్తుతం మన దేశం ప్రపంచంలోనే పాల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉండగా, తలసరి వినియోగం మాత్రం నిర్దేశించిన ప్రమాణాలకన్నా తక్కువగా ఉంది. పశువుల పెంపకం కొందరికి ఇంటిలోనే చేపట్టే పనిగా ఉండగా, మరికొందరికి పొలాలు/అడవుల్లో చేపట్టే కార్యకలాపం. మరికొందరు పశువులతో పాటు సంచార జీవితం గడుపుతున్నారు. పశువుల ఉత్పత్తిలో పాల తర్వాత మాంసం ప్రధాన ఉత్పత్తి. పశుగణానికి దాణా, మేత, నీరు, ఆశ్రయం, పశువైద్య సేవలు అవసరమవుతాయి. ఉత్పాదకాలు, వైద్యసేవలు, ఉత్పత్తులు/మార్కెట్ పరంగా వీటన్నిటినీ సమిష్టిగా పెంచే అవకాశముంది. ఈ నేపథ్యంలో 'జీవనోపాధులు' పాడి పరిశ్రమ కాకుండా ఇతర 'చిన్న పశుగణం' గురించి పరిశీలన జరిపింది.

ఎలాగైనా వీలు చేసుకుని బిపిన్ చంద్ర రచించిన 'ద మేకింగ్ ఆఫ్ మోడర్న్ ఇండియా: ఫ్రమ్ మార్క్స్ టు గాంధీ'ని చదవండి.

ఈ నెల అనుబంధంలో 'బృహత్తర ప్రయత్నం' కింద 'జాతీయ అక్షరాస్యతా మిషన్', 'క్షేత్రం' కింద 'పశ్చిమ కనుమలు', జీవనోపాధి నిర్వహణా నోట్స్ కింద 'పేదల సంస్థలు' ఇవ్వడం జరిగింది.

ఎప్పటిలాగే ఈ-లింక్స్‌లో భాగంగా 'పౌల్ట్రీ: ఎ సక్సెస్ స్టోరీ ఆఫ్ యాన్ ఎస్‌హెచ్‌జీ'ను, 'ఎంప్లాయింగ్ ఇండియా - గ్యారంటీయింగ్ జాబ్ ఫర్ ద రూరల్ పూర్' అన్న పుస్తకాన్ని, విలువ గొలుసు/ఉపరంగం కింద 'గోట్ వాల్యూ చెయిన్ ఇన్ ఉత్తరాఖండ్ అండ్ కన్‌స్ట్రక్షన్ సెక్టార్'ను ఇవ్వడం జరిగింది.

గతంలోలాగే ఒకచోట సమకూర్చిన డైలీ నోట్స్‌ను, ఇతర ఈ-జీవనోపాధుల కోర్సు విషయాలను లింకుగా ఇవ్వడం జరిగింది.

ఈ సంచిక చదవడం మీకు ఉపయుక్తంగా ఉంటుందని విశ్వసిస్తూ...

మీ

'జీవనోపాధుల' టీం

**అంతర్జాతీయ శరణార్థుల సంస్థ వివరాల ప్రకారం గతంలో ఏ సంవత్సరంలో లేని విధంగా ఈ సంవత్సరం 60 మిలియన్ల ప్రజలు నిర్వాసితుల/శరణార్థులుగా మారటం మొదటిసారని, భూమి మీద నివసించే ప్రతి 22 మందిలో ఒకరు శరణార్థిగా మారటం జరిగిందని సంస్థ తెలిపింది.**




**మనం పదేపదే చేసే తప్పులలో మన అజ్ఞానం ప్రతిబింబిస్తుంది.**

**ఈ నెల జీవనోపాధులు, అనుబంధాలు మరియు ఈ-కోర్సు**












జీవనోపాధులు
... భవితవ్యం

ఎడిటర్ ఇన్ చీఫ్ : జి. మురళీధర్
సీనియర్ ఎడిటర్ : టి. వెంకటేశ్వర్లు
వర్కింగ్ ఎడిటర్ : యస్.లక్ష్మణ్
సంపాదక సాహచర్యం : వి. అరవింద్
: కె. ఛాయా దేవి
: కె. రమేష్

**మాతో/మాదారిలో**

ఎ. ఉమ
జి. జానకి
జి. దయానంద్
వి. దీప్తి
కె. భారతి
బి. మధుసూదన్
పి. మధుసూదన్
కె. మంజుల
కె. కృష్ణ చైతన్య
వి. మురళీధర్
టి. నిర్మల
సి. రమేష్
ఎం. రవికృష్ణ
జి. రవిందర్
ఎం. లావణ్య
ఎ. వెంకట రమణ
కె. శ్రీదేవి
ఎం. సుగుణశ్రీ

**ప్రైవేట్ సర్క్యులేషన్ కోసం మాత్రమే**

**అక్షర లైవ్లీహుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ALPL)**

**సహకారంతో**

Contact:
Mobile: 9885499297
web: www.aksharakriti.org,
www.livelihoods.net.in
e-mail: akshara@aksharakriti.org,
jeevanopadhulu@gmail.com

**చిరునామా**
C/o. Akshara Network
for Development Support Services
HIG - II, B-25, F - 6, APHB కాలనీ
బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 500 044

## ఈ సంచికలో...

**ప్రత్యేకం**

**ఫోకస్: చిన్న పశుగణం (కోళ్ళు, బాతులు, మేకలు, గొర్రెలు, పందులు మొ.వి)** 11

నెలనెలా..

సంపాదకీయం 2
స్పందన మరియు న్యూస్ 4
జాతీయ వార్తలు 5
క్షేత్రం - **భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు** 6
సుక్షేత్రం - **కురుంబర్ ఆదిమ తెగ**
మథనం - **విలువ గొలుసు నైపుణ్యాలు ?** 7
సంభాషణ - **ఆమ్ఆద్మీ, నిస్సహాయులు, కమ్యూనిటీ లీడర్, క్షేత్రస్థాయి కార్యకర్త,** 8
అభివృద్ధి కార్యకర్త సంభాషణ 10
అభివృద్ధి సంస్థ - **కమ్యూనిటీ ఆర్గనైజేషన్, సహాయక సంస్థ, శిక్షణా సంస్థలు** 18
క్షేత్రంలో - **సంస్థ, పథకం/కార్యక్రమం, సదుపాయం** 19
నూతన జీవనోపాధులు - **బ్రెడ్ ఆమ్లెట్** 20
వ్యాపారం - **వ్యక్తిగత, సమిష్టి, సామాజిక** 20 & 21
జీవన తంత్రం - **కష్టార్జితం కానిది...** 21
పుస్తకాలు - క్లాసిక్ పుస్తకం : **ది మేకింగ్ ఆఫ్ మోడర్న్ ఇండియా** 22
లేటెస్ట్ పుస్తకం : **ది కంప్లీట్ గైడ్ టు లైవ్‌స్టాక్ ఫార్మింగ్**
లేటెస్ట్ పుస్తకం : **ఎక్స్‌టెన్షన్ టెక్నిక్స్ ఫర్ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్**
'యోగ'క్షేమం 23

**ఈ-వనరులు:** విలువ గొలుసు విశ్లేషణ : గోట్ వ్యాల్యూచైన్ ఎనాలిసిస్ ఇన్ ఉత్తరాఖండ్ 22
ఉపరంగం : కన్‌స్ట్రక్షన్ సెక్టర్
పుస్తకం : ఎంప్లాయింగ్ ఇండియా-గ్యారెంటింగ్ జాబ్ ఫర్ ద రూరల్ పూర్
వీడియో : పౌల్ట్రీ: ఎ సక్సెస్ స్టోరీ ఆఫ్ ఎ ఎస్.హెచ్.జీ

**బృహత్ ప్రయత్నం : జాతీయ అక్షరాస్యత మిషన్**
**క్షేత్రం : పశ్చిమ కనుమలు**
**లైవ్లీహుడ్ మేనేజ్‌మెంట్ నోట్స్ : ఇనిస్టిట్యూషన్స్ ఆఫ్ ది పూర్**

**ఈ-లైవ్లీహుడ్స్ లెర్నింగ్ కోర్స్ : క్యాప్సుల్ నెం: 208 - 236**

గమనిక: ఇందులో ప్రచురించిన రచనల్లోని అభిప్రాయాలు ఆయా రచయితలవి. వాటిని పత్రిక అభిప్రాయాలుగా భావించకూడదు.

# స్పందన




జనవరి జీవనోపాధుల పత్రికలో 'గిరిజనాభివృద్ధి' అనే సంచిక చాలా బాగుంది. మీ బృందానికి ధన్యవాదములు.

సేవా భారతి సంస్థ



'ఆకర్షణీయ నగరాల మిషన్' పట్టణ పేదలకు మంచి జీవితాన్ని అందించగలదా?

## ➤➤ న్యూస్ ➤➤

**✠ 'మిషన్ ఇంద్రధనుష్'లో రాష్ట్రం భేష్:**

చిన్నారులకు రోగనిరోధక టీకాలను అందించడంలో దేశంలోనే తెలంగాణ తొలిస్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 'మిషన్ ఇంద్రధనుష్' కార్యక్రమాల రూపేణా 46,273 మంది బాలలకు పూర్తి స్థాయిలో టీకాలను అమలు చేయటంతో ఇది సాధ్యమైంది. దేశవ్యాప్తంగా ఇంద్రధనుష్ అమలుపై ప్రగతి (ప్రో యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లీమెంటేషన్) మాధ్యమం ద్వారా అన్ని రాష్ట్రాల ఉన్నతాధికారులతో ప్రధానమంత్రి సమీక్ష నిర్వహించారు. ఇందులో అత్యుత్తమంగా నిలిచిన తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖను ఆయన అభినందించారు. నిర్దిష్ట కాలవ్యవధిలో పిల్లలందరికి టీకాలు వేసేందుకు వ్యవస్థాగతంగా కార్యాచరణ ప్రణాళికను చేపట్టాలని స్పష్టంచేశారు. పక్కా ప్రణాళికతోనే తెలంగాణ ఇంద్రధనుష్ నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోగలిగిందని రాష్ట్ర వైద్యాధికారులు తెలిపారు. రోగ నిరోధక టీకాలు అమలులో 94 శాతం లక్ష్యాన్ని చేరటం, సూక్ష్మస్థాయి ప్రణాళికలో 97 శాతం అమలు చేరడం, విస్తృతస్థాయిలో ప్రచార కార్యక్రమాలల్లో వంద శాతం ప్రతిభ కనబరచటం లాంటి మూడు అంశాల్లో తెలంగాణ అత్యుత్తమంగా నిలిచిందన్నారు.

**✠ ఉల్లి రైతులకు గుర్తింపు కార్డులు:**

ఉల్లి పంటకు గిట్టుబాటు ధర ఇప్పించి తెలంగాణ రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలంగాణ మార్కెటింగ్ శాఖ ప్రకటించారు. తెలంగాణలో ఈ రబీలో ఉల్లి సాగు చేసిన రైతులు కొందరే ఉన్నారని, ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున ఉల్లిగడ్డలను హైదరాబాద్ మార్కెట్‌కు తెస్తున్నందున ఇక్కడి పంటకు సరైన ధర రావడం లేదని ఆయన తెలిపారు. ఉల్లి పంటకు గిట్టుబాటు ధర ఇప్పించడంపై మార్కెటింగ్‌శాఖ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. రాష్ట్రంలో ఉల్లి పంట సాగు చేస్తున్న పొలాల వద్దకెళ్ళి రైతులకు గుర్తింపు కార్డులు అందజేస్తామని మంత్రి తెలిపారు.

**✠ రూ.2/-లకే కిలో గోధుమలు:**

తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డుదారులకు సరఫరా చేసే గోధుమల కోటాను పెంచడంతో పాటు కిలో రూ.2/-లకే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఒక్కో కార్డుపై కిలో ఇస్తున్న గోధుమలను మార్చినెల కోటా నుంచి గ్రామీణ ప్రాంతాల్లో 2 కిలోలు, పట్టణ ప్రాంతాల్లో 5 కిలోల చొప్పున పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఆహార భద్రత చట్టం అమలులో భాగంగా కేంద్రం రాష్ట్రానికి గోధుమల కోటాను పెంచింది. గోధుమల నిల్వలు పెరగడంతో వాటిని పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం కిలో రూ.5/- చొప్పున సరఫరా చేస్తుండగా ఇకనుంచి రూ.2/-లకే సరఫరా చేయనున్నారు.

**✠ పట్టణ పేదల గృహాలకు రూ.150 కోట్లు:**

ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణ పేదల గృహాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి మరో 150 కోట్లు మంజూరయ్యాయి. 2021 నాటికి అందరికి గృహ వసతి కల్పించే ప్రాజెక్టులో భాగంగా కేంద్రం ఈ నిధులు కేటాయించింది. అందరికి గృహాల పథకం కింద ఆంధ్రప్రదేశ్ నుంచి 60 పట్టణాలను కేంద్రం ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా 38 పట్టణాల్లోనే 1.2 లక్షల గృహాలను రూ.6713 కోట్లు సహకారంతో చౌకధరల్లో గృహాలు అందించేందుకు రాష్ట్రం 78 ప్రాజెక్టులను గుర్తించింది. లబ్ధిదారుల వాటాతో కలిపి ఒక్కో గృహాన్ని దాదాపు రూ.6 లక్షల ఖర్చుతో పూర్తి చేయనున్నారు. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమాన వాటా కింద నిధులు మంజూరు చేస్తాయి. ఈ గృహాలను నిర్మించేందుకు తొలివిడత కింద కేంద్ర గ్రాంటులో రూ.720 కోట్లు ఇస్తామని పేర్కొంది. తాజాగా రూ.150 కోట్లు ఇచ్చింది.

**✠ ఈ-పాస్‌పై వీఆర్వోలకూ శిక్షణ:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చౌకధరల దుకాణాల్లో అమలు చేస్తున్న ఈ-పాస్ యంత్రాల పనితీరు, సాంకేతిక అంశాలపై గ్రామ రెవెన్యూ అధికారు (వీఆర్వో)లకూ ప్రత్యేకంగా శిక్షణనిచ్చే కార్యక్రమానికి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ శ్రీకారం చుట్టింది.

(మూలం: ఈనాడు, ఆంధ్రజ్యోతి, నమస్తే తెలంగాణ) ✸

## జాతీయ వార్తలు

**✠ పేదలకు రూ.5 లక్షల్లోపే ఇళ్ళు:**

కేంద్ర ప్రభుత్వం ఆకర్షణీయ నగరాలతోపాటు దేశంలోని పేదలకు రూ.5 లక్షల్లోపే ఇళ్ళను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు కేంద్ర రవాణాశాఖమంత్రి పేర్కొన్నారు. అసోచేమ్ నిర్వహించిన 'ఆకర్షణీయ నగరాలు' సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. 'తక్కువ ఖర్చులో అందరికి గృహవసతి కల్పించడం చాలా ముఖ్యమైనది. దేశ జనాభాలో ఒక్క శాతం మంది మాత్రం రూ.10 లక్షల కంటే ఎక్కువ మొత్తం వెచ్చించి ఇళ్ళు కొనుగోలు చేయగల స్థితిలో ఉండడం ఇందుకు పెద్ద అవరోధం. మనం రూ.5 లక్షల్లోపు ధరతో ఇళ్ళను అందుబాటులోకి తీసుకొస్తే మొత్తం జనాభాలో 30 శాతం మందికి కొనుగోలు' చేయగలరని అని అన్నారు. ఆకర్షణీయ నగరాలతోపాటు నిరుపేదలకు నివాస గృహాలు అందుబాటులోకి తేవడమనేది మోదీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత అంశమని పేర్కొన్నారు.

**✠ జాతీయ రహదారులను 2 లక్షల కి.మీ॥లకు విస్తరిస్తాం – మంత్రి:**

దేశంలో జాతీయ రహదారులను 2 లక్షల కిలోమీటర్ల మేర విస్తరిస్తామని కేంద్ర రోడ్డు రవాణా, రహదారులశాఖ మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలోని అన్ని రహదారులు పొడవు 52 లక్షల కి.మీ॥ కాగా, ఇందులో 96 వేల కి.మీ॥ (2 శాతం) మాత్రమే జాతీయ రహదారులున్నాయని, అయితే 40 శాతం వాహనాలు జాతీయ రహదారులపై ప్రయాణించడం వల్ల సుమారు 5 లక్షల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, 1.5 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. అందుకే దేశంలో 70 నుంచి 80 శాతం జాతీయ రహదారులపై ప్రయాణించేందుకు వీలుగా వీటిని 2 లక్షల కి.మీ॥కు విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించిదని అన్నారు.

**✠ త్వరలో 'స్మార్ట్ కార్డు' పథకం – మంత్రి:**

ప్రధానమంత్రి 40 కోట్ల మందికి పైగా అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రతనిచ్చే 'స్మార్ట్ కార్డు' పథకాన్ని త్వరలో ప్రారంభిస్తారని కేంద్ర కార్మికశాఖ మంత్రి పేర్కొన్నారు. ఉద్యోగ భవిష్యత్ నిధి (EPF)కు చెందిన ప్రపంచ వ్యాప్త కార్యకలాపాల కేంద్రం (G-SOC)ను మంత్రి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నెలరోజుల్లో 'స్మార్ట్ కార్డు'గా పేర్కొనే UWIS (అసంఘటిత కార్మికుల గుర్తింపు సంఖ్య) కార్డులను ప్రారంభిస్తాం. ఈ కార్యక్రమం కోసం ప్రధాని సమయం కోరాం' అన్నారు. EPFO, కార్మికుల రాజ్యబీమా సంస్థ (ESI) పరిధిలోకి రాని 40 కోట్ల మంది కార్మికులకు ఈ కార్డుల ద్వారా సామాజిక భద్రత కల్పిస్తామన్నారు. దీంతో వారు ప్రభుత్వం అందించే పింఛను, బీమా తదితర సౌకర్యాలు పొందవచ్చని తెలిపారు.

**✠ 2030 నాటికి మలేరియా నిర్మూలన – కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించిన కేంద్రం:**

మలేరియాను 2030 నాటికి పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ లక్ష్యాన్నీ సాధించడానికి కట్టుబడి ఉన్నామని, ఇందుకు భారీ ఆర్థిక వనరులు అవసరమని కేంద్ర ఆరోగ్యమంత్రి తెలిపారు. ఆగ్నేయాసియా ప్రాంతంలో మొత్తం మలేరియా కేసుల్లో 70% మనదేశంలోనే వెలుగుచూస్తున్నాయని మంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో మలేరియా మరణాల్లో 69% మనదేశంలోనే సంభవిస్తున్నాయన్నారు. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు 2024 వరకు మలేరియా కేసులను ప్రతి వెయ్యి మంది జనాభాకు ఒకటి కన్నా తక్కువకు తగ్గించాలనేది కార్యాచరణ ప్రణాళిక లక్ష్యమని వివరించారు. విధానపరమైన అంశాల్లో మలేరియా నిర్మూలన కార్యక్రమాన్నీ చేర్చాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కోరతామన్నారు. మలేరియా ముప్పు అధికంగా గల ప్రాంతంలో సుమారు 200 జిల్లాలున్నాయని అవి: ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, గుజరాత్, ఛత్తీస్‌ఘఢ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌తో పాటు 7 ఈశాన్య రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నాయని వెల్లడించారు. దేశ జనాభాలో 80 శాతానికి పైగా ఈ జిల్లాల్లోనే నివసిస్తున్నారు. గత పదేళ్లలో ఒక్క మలేరియా మరణమూ సంభవించలేదని శ్రీలంక ప్రభుత్వం ప్రకటించింది.

**✠ 4 కిలోలు తగ్గనున్న గ్యాస్ సిలిండర్ బరువు:**

వంటగ్యాస్ సిలిండర్ల బరువును ఇప్పుడున్న 15.3 కిలోల నుంచి 11.3 కిలోలకు (నాలుగు కిలోల మేర) తగ్గించనున్నారు. వాటిలో ఉండే గ్యాస్ మాత్రం ఇప్పుడున్నట్లుగానే 14.2 కిలోలు ఉంటుంది. కేవలం సిలిండర్ బరువు మాత్రమే తగ్గనుంది. 2018 నుంచి కొత్త సిలిండర్లు అందుబాటులోకి వస్తాయి. కేంద్ర పెట్రోలియం మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ లి॥ (HPCL) వీటి తయారీని ప్రారంభించింది. చిన్న సిలిండర్లనూ తయారు చేయాలని HPCL నిర్ణయించినట్లు సమాచారం. 2,5,10 కిలోల గ్యాస్‌తో కూడిన ఐదువేల సిలిండర్లను తొలివిడతలో రూపొందించనున్నట్లు తెలుస్తోంది.

**✠ మరో 3250 పట్టణాల్లో జీవనోపాధి కార్యక్రమం:**

పట్టణ ప్రాంత పేదల్ని దృష్టిలో పెట్టుకొని కేంద్రం రూపొందించిన జీవనోపాధి కార్యక్రమం మొత్తం అన్ని పట్టణ స్థానిక సంస్థలకు విస్తరించనుంది. తొలుత దీనిని 790 పట్టణాల్లో అమలు చేయాలని నిర్ణయించారు. తాజాగా మరో 3250 పట్టణాలు దీనికి కలిశాయి. ఏయే పట్టణాల్లో అమలు చేయాలో ఎంపిక చేసుకునే స్వేచ్ఛను రాష్ట్రాలకే ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో మొదట ఎంపిక చేసిన 47 పట్టణాలకు అదనంగా 78 పట్టణాలకు అవకాశం లభించింది. అత్యధికంగా తమిళనాడులో 681, ఉత్తరప్రదేశ్‌లో 566 పట్టణాలకు పథకం విస్తరిస్తుంది. జాతీయ పట్టణ జీవనోపాధి కార్యక్రమం (NULM) పేరును 'దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన– NULM'గా మార్చారు. నైపుణ్యాభివృద్ధి, శిక్షణల ద్వారా పట్టణ పేదల ఆదాయాన్ని పెరిగేలా చూడడం దీని ముఖ్యోద్దేశం. వ్యక్తులకే కాకుండా బృందాలకూ రుణాలు అందించడంతో పాటు నిరాశ్రయుల కోసం వసతి కల్పించడం, తోపుడుబళ్ళ వ్యాపారులకు సదుపాయాలు చూపించడం, చెత్త ఏరుకుని బ్రతికేవారికి బాసటగా నిలవడం వంటివీ ఈ పథకంలో ఉన్నాయి. లక్షకంటే ఎక్కువ జనాభా ఉన్నచోటే ఈ పథకాన్ని తొలుత అమలు పరిచారు. ఇప్పుడా పరిమితి తొలగించారు. ఒక్కొక్కరిపై శిక్షణ కింద రూ.15,000 ఖర్చు చేస్తారు. వ్యక్తులకైతే రూ.2 లక్షలు, బృందాలకు రూ.10 లక్షలు రుణమిస్తూ దానిపై వడ్డీలో 5 నుంచి 7% రాయితీ కల్పిస్తారు.

**✠ పట్టణ పేదలకు ఆశ్రయం–20 రాష్ట్రాల్లో 770 'షెల్టర్ల'కు కేంద్రం సహకారం:**

తలదాచుకోవటానికి నీడలేని పట్టణ నిరుపేదల కోసం కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాల్లో 770 ఆశ్రయ కేంద్రాలకు (షెల్టర్లకు) ఆర్థిక పరమైన సహకారం అందిస్తోంది. వీటిలో 358 కేంద్రాలను కొత్తగా మంజూరు చేయగా, ఇప్పటికే 149 షెల్టర్లకు మరమ్మతులు జరిపి పునరుద్ధరిస్తోంది. మిగిలిన 263 షెల్టర్లకు కేంద్రం సహకారం అందిస్తోంది.✸

## భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు



'భారత్ - బంగ్లాదేశ్ సరిహద్దులతో సుధీర్ఘ సరిహద్దును కలిగి ఉన్నది. ఇరుదేశాల మధ్య ఈ సుధీర్ఘమైన సరిహద్దు 3,958 కి.మీ॥ కలిగి ప్రపంచంలో 5వ స్థానాన్ని ఆక్రమించింది. ఇట్టి సరిహద్దు భారతదేశంలోని వివిధ రాష్ట్రాలతో కలిగి ఉంది. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌తో 2,217 కి.మీ॥, త్రిపురతో 866 కి.మీ॥, మేఘాలయతో 443 కి.మీ॥, అస్సాం 262 కి.మీ॥, మిజోరాంతో 180 కి.మీ॥ల సరిహద్దును కలిగి ఉంది. ఈ సరిహద్దు ప్రాంతం సహజ, సంస్కృతుల నిలయంగా ఉండటంతో ఇట్టి ప్రాంతాన్ని నిర్వహించటం ఇరుదేశాలకు సవాలుగా ఉంది.

ఈ సరిహద్దు భూభాగం కొండలు, అడవులు, మైదానాలు, నదీతీర ప్రాంతాలు, లోతట్టు పల్లపు ప్రదేశాలు కలిగి విభిన్న భౌగోళిక లక్షణాలను కలిగి ఉంది. ఉత్తర బెంగాల్, దక్షిణ అస్సాం, మేఘాలయ, త్రిపుర రాష్ట్రాలతో దట్టమైన అటవీ ప్రాంతాన్ని కలిగి ఉంది.

ఇది విస్తృతమైన సాగుభూములను కలిగి ఉండటం, ఇక్కడి స్థానిక ప్రజలు వ్యవసాయ నైపుణ్యాలను కలిగి ఉండటం వ్యవసాయమే జీవనోపాధిగా మలుచుకొని జీవించడానికి అవకాశం ఏర్పడింది. పశ్చిమ బెంగాల్ - బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతం విభజన తరువాత కూడా వ్యవసాయంను ఆధారంగా చేసుకొని అక్కడి ప్రజలు జీవిస్తున్నారు.

ఈ సరిహద్దు ప్రాంతం అనేక నదుల కలయికకు నిలయంగా ఉంది. ముఖ్యంగా అస్సాంలోని దుబ్రి ప్రాంతంలో నిరంతర నిఘా పెట్టడం చాలా కష్టంతో కూడినది. ఎండకాలం మినహా, మిగతా కాలాలలో నదులు, అనేక ఉపనదులు, పాత ప్రాంతాలలోనే కాకుండా కొత్త ప్రాంతాలలోను, అడవులలో కూడా ప్రవహిస్తాయి.

ఈ సరిహద్దు ప్రాంతంలోని రైతులు సాగుకు సంబంధించి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా సరిహద్దు సమస్యలు, అక్రమంగా బంగ్లాదేశ్ నుండి భారత్‌లోకి వలసలు రావటం, బంగ్లాదేశ్ నుండి భారత్‌లోకి తిరుగుబాటుదారుల ముఠాలు రావటం, భారత సైన్యం ఇట్టి తిరుగుబాటుదారుల ముఠా సంచార కేంద్రాలపై ఆపరేషన్లు నిర్వహించటం జరుగుతుంది.

ప్రభుత్వం భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతానికి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించింది. అయినప్పటికీ ఈ సరిహద్దు ప్రాంతం భౌగోళికంగా క్లిష్టతతో కూడి ఉండటం, సరైన రోడ్లు, విద్యా సంస్థలు, ఆసుపత్రుల వంటి సౌకర్యాలు లేకపోవటం, ప్రభుత్వ పరిపాలనను నోచుకోలేక సుదూరంలో ఉండటంతో అభివృద్ధికై దూరంగా ఉంది. అందువల్ల అక్రమ వలసలు, నల్లమందు, ఆయుధాలు, మానవ అక్రమ రవాణా ఎక్కువ ఉంది. ఇట్టి తీరుతెన్నులను సరిహద్దులోని వివిధ రాష్ట్రాలు, రాష్ట్రస్థాయిలో విద్యా రంగంపై దృష్టి కేంద్రీకరించటం ద్వారా సరిహద్దులోని ప్రాంతాలకు సమతుల్యతను పెంపొందించవచ్చు. ✷



## కురుంబర్ ఆదిమ తెగ



'కురుంబర్ ఆదిమ తెగ' కేరళ రాష్ట్రంలోని అట్టపడి, పాలక్కడ్ జిల్లాల్లో నివసిస్తున్నారు. ముఖ్యంగా ఈ ఆదిమ తెగలు పశ్చిమ కనుమలలోని నీలగిరి బయోస్ఫియర్ రిజర్వ్ అడవులలో నివాసంను ఏర్పరచుకొని జనావాసాలకు దూరంగా ఉంటున్నారు.

కురుంబర్ ఆదిమ తెగల జనాభా 1991 నాటి జనాభా లెక్కల ప్రకారం 1820 నాటికంటే తక్కువగా ఉన్నట్లుగా తేలింది. అదేవిధంగా 1602 నాటికంటే 1996-97లోని సామాజిక ఆర్థిక సర్వే వల్ల వీరి జనాభా చాలా వరకు తగ్గినట్లుగా తెలుస్తుంది. వీరి మాతృభాష మళయాళం, తమిళం.

ఈ ఆదిమ సమాజం అడవులలో సమూహాలుగా ఏర్పడి స్థిరనివాసం ఏర్పరచుకొన్నాయి. ఇట్టి స్థిరనివాసాలను గ్రామాలుగా పిలుస్తున్నారు. ప్రతి గ్రామంలో ఒక గ్రామ పెద్ద ఉంటాడు. ఇతను భండారీ, మన్నుక్కరన్‌లకు సహాయకంగా ఉంటాడు. భండారీ అనే అతను ఇట్టి ఆదిమ సమాజానికి సంబంధించిన సామాజిక కార్యకలాపాలను నిర్వహిస్తాడు. మన్నుక్కరన్ ఆదిమ తెగల సంప్రదాయ వ్యవసాయ విధానంలో నిష్ణాతులుగా ఉంటారు. ఈ ఆదిమ తెగల అక్షరాస్యత చాలా తక్కువగా ఉండటం, ప్రభుత్వం నుండి ఎలాంటి కార్యక్రమాలు, పథకాలు అందుబాటులో లేకపోవడంతో వీరు అభివృద్ధికి నోచుకోలేకపోయారు.

ఈ తెగ ప్రజలు ప్రధానంగా గజ్జి, డయేరియా, కోరింత దగ్గు వంటి అనారోగ్య పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మైదాన ప్రాంతాల వారు గిరిజన ఆదిమ ప్రాంతాలకు రావటం, గిరిజనులు వీరితో రహస్యంగా నల్లమందు సాగుచేయడం మరియు నల్లమందుకు, మద్యానికి గిరిజనులు బానిసలుగా మారటంతో వీరి ఆరోగ్య స్థితిగతులు క్రమేణా క్షీణిస్తున్నాయి.

ఈ ఆదిమ తెగలు ప్రధానంగా విస్థాపన వ్యవసాయం, కలపేతర అటవీ ఉత్పత్తుల సేకరణ చేస్తూ జీవనోపాధులను పొందుతున్నారు. ఇట్టి కలపేతర అటవీ ఉత్పత్తులను గిరిజన కో-ఆపరేటివ్ కార్పోరేషన్‌లో అమ్మటం ద్వారా లబ్ధిని పొందుతున్నారు. ప్రధానంగా వీరు పప్పుధాన్యాలు, రాగి, చేమ, కూరగాయలను అడవి భూములలో పండిస్తూ సాంప్రదాయ విధానాలను, రాజకీయాలను పాటిస్తున్నారు. కొంతమంది ఈ గిరిజన తెగకు చెందినవారు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారు.

ఈ తెగ జనాభా రోజురోజుకు తగ్గుతుంది. అందువల్ల వీరిని రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకుగాను వీరి అభివృద్ధికై ప్రభుత్వంవారు సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రూపొందించాల్సి ఉంది. ఇట్టి ప్రణాళిక/పథకాలు ఆదిమ తెగలకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, సంస్కృతిపరంగా బలోపేతం చేసేలా రూపొందించి వారికి విజ్ఞానాన్ని, నైపుణ్యాలను పెంచేలా కృషిచేయాల్సివుంది. అంతేగాకుండా వారికి ఉన్నటువంటి జీవనోపాధులను బలోపేతం చేయాలి. అందుకుగాను ప్రభుత్వం మౌలిక అవస్థాపన సౌకర్యాలు కల్పించి, వారి జీవితాలను, ఆవాసాలను, గౌరవప్రదంగా ఉండేలా చూడాల్సిన అవసరం ఎంతైన ఉంది. ✷

# విలువ గొలుసు నైపుణ్యాలు ?

*భీష్మ ఏకాదశి శుభాకాంక్షలు! వాలంటైన్స్ డే శుభాకాంక్షలు!*

*లీప్ దినోత్సవ శుభాకాంక్షలు!*

రూర్బన్ మిషన్‌ను ప్రారంభించడం జరిగింది.

మనం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు కట్టుబడి ఉన్నాం. అంతర్జాతీయ మానవ అభివృద్ధి లక్ష్యాలకు కట్టుబడి ఉన్నాం. పేదలు, నిర్భాగ్యులకు సాధికారత చేకూర్చడానికి కట్టుబడి ఉన్నాం. మహిళల సాధికారతకు కట్టుబడి ఉన్నాం. ఈ వాగ్దానాన్ని నెరవేర్చడంలో మహిళల సంస్థలు వేదికలుగా ఉపయోగపడతాయని మనం విశ్వసిస్తున్నాం. వాటిని క్రమంగా పెంచుకుంటూ పోవడానికి కట్టుబడి ఉన్నాం. ఏదైనా కొరత ఏర్పడినపుడు మనం అక్కడ ఉంటామా? వారిని చేరుకోగలమా?

జాతీయతకు, భావప్రకటనా స్వేచ్ఛకు మధ్య మాటల యుద్ధం నడుస్తున్న సందర్భంలో 2015-16 ఆర్థిక సర్వేతో ప్రారంభించి పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. దానిలోని ప్రధానాంశాలు -

* స్థూల జాతీయోత్పత్తి రేటు 7.0-7.75% మధ్య ఉంటుందని అంచనా వేయడం జరిగింది. ద్రవ్యోల్బణ రేటు 4.5-5% ఉంటుందని అంచనా.

* అంతర్జాతీయ ఆర్థిక మందగమనం నేపథ్యంలో భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం స్థిరంగా ఉంటుందని భావిస్తున్నారు.

* ముడి చమురు ధరలు మరింత తగ్గుతాయని భావిస్తున్నారు.

* సబ్సిడీ బిల్లు మరింత తగ్గింపు (GDPలో 2%కన్నా తక్కువ)

* ఆర్థిక లోటు లక్ష్యాలను చేరుకోవడంలో 7వ పే కమిషన్ ప్రతిపాదనలు, వన్ ర్యాంక్ వన్ పెన్షన్ పథకం ప్రతిబంధకాలుగా భావిస్తున్నారు.

* GST బిల్లులో జరుగుతున్న ఆలస్యం ఒక పెద్ద సమస్యగా పరిణమించింది. సంస్కరణా పథంలో ఇది ఒక ముఖ్యమైన చర్య.

* తరలిపోతున్న విదేశీ పెట్టుబడులను అంతర్గత డిమాండ్‌తో భర్తీ చేసుకోవచ్చని భావిస్తున్నారు.

* ఆరోగ్యం, విద్య, వ్యవసాయంలో మరిన్ని పెట్టుబడులు ఉంటాయని అంచనా.

* బడ్జెట్ అంచనాలకన్నా ఎక్కువ ఆదాయం వస్తుందని భావిస్తున్నారు.

* పన్నుల పరిధి 5.5% నుంచి 20%కు పెంపు

* సేవా పన్ను 9.2% వంతున పెరుగుదల. ఆర్థిక వ్యవస్థలో దీని వాటా 53%.

* వాతావరణ మార్పుల కోసం బడ్జెట్‌లో పలు పథకాల ప్రతిపాదన

* పాల ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానం. మొత్తం ప్రపంచ పాల ఉత్పత్తిలో భారత్ వాటా 18.5%.

బడ్జెట్ ఏ మేరకు ఈ సర్వేను ప్రతిఫలిస్తుందో వేచి చూడాలి.

నైపుణ్య కల్పన - గ్రామీణ భారతదేశం, గ్రామీణ యువతకు ఉపయోగపడేలా దీనిని ఏ విధంగా తీర్చిదిద్దగలము? ఒక సమిష్టి కృషి ద్వారా ఉపాధి మార్కెట్‌లో పట్టణ, గ్రామీణ అభ్యర్థుల మధ్య అనవసర పోటీ లేకుండా ఉండడానికి మనం ఏం చేయగలం? గ్రామీణ, పట్టణ నైపుణ్య మిషన్‌లను ఏకం చేయాలా?

మనం ఉద్యోగాలు, స్వయం ఉపాధి కొరకు నైపుణ్యాలు అందజేయగలమా? ఎంటర్‌ప్రెన్యూవల్ సహకారం, దిశానిర్దేశం చేయగలమా? ప్రస్తుతం స్వయం ఉపాధి పొందుతున్న వారిని, కుటుంబపరమైన ఉపాధి కలిగిన వారిని దీనిలోకి ఎలా తీసుకురాగలం? విలువ గొలుసు సమీక్షను దీని పరిధిలోకి ఎలా తీసుకురాగలం? విలువగొలుసులోని ఖాళీలను ఎలా భర్తీ చేయగలం? మనం విలువ గొలుసుకు సహకరించగలమా? స్వయం ఉపాధి పొందుతున్న వారికి ముందు, వెనుక సహాయసహకారాలు అందేలా, విలువ జోడింపు సాధించేలా వారిని సమిష్టీకరించగలమా? MGNREGA పనివారందరూ నిజంగా స్వయంగా ఉపాధి పొందేలా ఎలా నిర్ధారించుకోగలం?

ఉద్యోగాలకు ఉన్న డిమాండ్‌ను మనం ఎలా గుర్తించడం? ఉత్పత్తులు, సేవలకు ఉన్న డిమాండ్‌ను ఎలా గుర్తించాలి? ప్రస్తుతం యువత వద్ద ఉన్న నైపుణ్యాలు, వారి కోరికలకు అనుగుణంగా మనం వారికి సలహాలు ఇవ్వగలమా? వారి నాణ్యతను ఎలా నిర్ధారించుకోవాలి? వారికి మార్కెట్ అవకాశాలు అందేలా ఎలా సహకరించగలం? మనం స్థానిక సంస్థలకు భాగస్వాములుగా ఉంటూ, వాటికి యాజమాన్యం కల్పిస్తూ, అవి మార్కెట్ అవసరాలు, నైపుణ్యాలు, ఉద్యోగాలకు అనుగుణంగా అవసరంలో ఉన్న యువతను గుర్తించేలా చేయగలమా?

కార్పొరేట్ సంస్థలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా సామాజిక సమ్మేళనం, సామాజికాభివృద్ధి, జీవనోపాధి సమిష్టి సంఘాలకు సహకరిస్తాయా? పంచాయితీలు గ్రామపంచాయితీ ప్రణాళికలు రచించి, వాటికి నిధులు అందించగలవా?

మనం యువతకు అతడు/ఆమె కోరుకున్న నైపుణ్యం అందేలా భరోసా ఇవ్వగలమా? వివిధ స్థానిక సంస్థలు నైపుణ్యాలను అందించే బాధ్యతలను తీసుకొనేలా చేయగలమా? నైపుణ్యాలను అందించే సంస్థలు, స్థానిక ప్రజా సంస్థల మధ్య భాగస్వామ్యాన్ని నెలకొల్పగలమా?

మనం ఎలాంటి ప్రతిబంధకాలూ లేకుండా భారతదేశంలోని 1-2% (ప్రతి ఏటా ఉద్యోగ విపణిలోకి వస్తున్న యువత సంఖ్య) జనాభాకు అవకాశాలు కల్పించగలమా? నాణ్యతా ప్రమాణాలు సాధించగలమా? వారి ఆకాంక్షలు నెరవేర్చగలమా?

**జి. మురళీధర్** ✸




**ఫిబ్రవరి 2, ప్రపంచ తడినేలల దినోత్సవం**




**ఫిబ్రవరి 4, ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం**

## అప్పులను తీర్చాలి...

**మీ గురించి మరియు మీ కుటుంబం వివరాలు తెలపండి?**

నా పేరు ఈసబోయిన వెంకటమ్మ, వయస్సు 45 సం॥రాలు. నేను బి.సి. కమ్యూనిటి వర్గానికి చెందుతాను. నేను నిరక్షరాస్యురాలిని. నేను నా భర్త నుండి విడిపోయి నా పిల్లలతో కలిసి నివసిస్తున్నాను. నాకు ఇద్దరు కూతుర్లు, ఒక కొడుకు. నా ఇద్దరి కూతుర్ల వివాహం చేశాను. నా కొడుకు 10వ తరగతి వరకు చదువుకున్నాడు. మా స్వగ్రామం తాళ్ళఊకలు, మరిపెడ మండలం, వరంగల్ జిల్లా.

నా భర్త కొన్ని అనివార్య కారణాల వల్ల నన్ను వదిలి రెండవ భార్యతో జీవిస్తున్నాడు. నా పెద్దకూతురుకు వివాహమై, పిల్లలైన తరువాత ఆమె భర్త కూడా కొన్ని అనివార్య కారణాలతో వదిలివేయడంతో నాకు మరింత బరువు బాధ్యతలు పెరిగాయి. నా కొడుకు బైక్ మెకానిక్‌గా పనిచేస్తూ నా కుటుంబానికి చేయూతనిస్తున్నాడు. నా కుటుంబానికి 1.5 సెంట్ల వ్యవసాయ భూమి ఉంది అదే నాకు ప్రధాన ఆస్తిని, జీవనోపాధిని కల్పిస్తుంది.

**మీరేమి పనిచేస్తున్నారు?**

నేను మా గ్రామంలో వ్యవసాయ కూలీ పనులు చేస్తున్నాను. వాటి ద్వారా రోజుకు రూ.150/- కూలీ పొందుతాను. అంతేగాకుండా మరిపెడ మండల సమాఖ్య మరియు శ్రీరాం చిట్ ఫండ్ కార్యాలయాలలో ఊడ్చేపని పార్ట్‌టైంగా చేస్తున్నాను. వీటిద్వారా నెలకు రూ.4500/- వరకు సంపాదిస్తాను. అదేవిధంగా నా కూతురు, నాతోపాటు కూలీ పనిచేస్తూ ఆమెకూడా రోజుకు రూ.150/-లు వరకు సంపాదిస్తుంది.

నేను మహిళా SHGలో సభ్యురాలిగా ఉండటంతో నా కూతురు వివాహానికి రుణం తీసుకున్నాను. అప్పటి సంక్లిష్ట పరిస్థితులను అధిగమించాను. అందువల్ల సంఘానికి ప్రతినెల వాయిదాను చెల్లిస్తున్నాను.

**మీరు ఏవిధమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు?**

ప్రస్తుతం నేను చాలా సమస్యలను ఎదుర్కొంటున్నాను. ముఖ్యంగా నాకు ఆస్తిగా ఉన్నటువంటి భూమి ధర మార్కెట్‌లో చాలా విలువ పెరిగింది. అందువల్ల నా అన్నదమ్ములు, మరియు నా భర్త భూమి విషయంలో నన్ను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నారు. నా కూతుర్ల వివాహానికై రూ.3 లక్షల వరకు అప్పు నాకు పెద్దగా సమస్యగా తయారైంది. ఇది ప్రస్తుతం సంక్లిష్టంగా మారడంతో ఈ బాధనుండి ఎలా అధిగమించాలో నాకు అర్థం కావడం లేదు.

**మీకు ప్రభుత్వం నుండి ఏమైనా లబ్ధి చేకూరిందా?**

నేను ప్రభుత్వం నుండి రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, జాతీయ ఉపాధి హామీ కార్డును మరియు ఓటర్ కార్డులను పొందాను.

**మీ భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

భవిష్యత్‌లో నాకున్నటువంటి అప్పులను తీర్చివేసి, నా పెద్దకూతురుకు కిరాణషాపు పెట్టించాలనుకుంటున్నాను. ✷



## సొంతిల్లును నిర్మించుకోవాలనుకుంటున్నాను...

**మీ గురించి చెప్పండి?**



నా పేరు మడకం రామయ్య, వయస్సు 70 సం॥రాలు. నేను నిరక్షరాస్యుడిని. మేము కోయదొర గిరిజన తెగకు చెందినవారము. నేను, నాభార్య, ఇద్దరు కొడుకులు కలిసి నివసిస్తున్నాను. నా పెద్ద కొడుకు గ్రామంలో వ్యవసాయ చేస్తుండగా, చిన్నకొడుకు హైదరాబాద్ నగరంలో కూలీ పనిచేస్తున్నాడు. మా స్వగ్రామం గడ్డిగూడెం, పినపాక మండలం, ఖమ్మం జిల్లా, తెలంగాణ రాష్ట్రం.

**మీరు ఏం పనిచేస్తారు?**

నా వృద్ధాప్యం, ఆరోగ్య సమస్యల కారణంగా బరువైన/శారీరక శ్రమతో కూడిన పనులను చేయలేను. అందువల్ల నేను మా గ్రామంలో తేలికపాటి పనులను చేస్తుంటాను. గతంలో నేను వ్యవసాయ పనులు, కూలీపనులను చేసేవాడిని. నాకున్నటువంటి 4 గేదెలు, ఒక జత ఎద్దులను మేపేందుకు గ్రామంలోని సామాజిక అటవీ భూములలోని తీసుకెళ్ళి తిరిగి సాయంత్రం ఇంటికి తీసుకొచ్చేవాడిని. అదేవిధంగా నాకున్నటువంటి 2 ఎకరాల భూమిలో నా పెద్ద కొడుకు పత్తి, వరిని సాగుచేయగా, క్రితం సం॥లో వర్షాభావ పరిస్థితుల కారణంగా పంట ఉత్పత్తిని తక్కువగా పొందాను.

ప్రతిరోజు ఉదయం పొలానికి వెళ్ళి చూడటం, పంట ఉత్పత్తిని పెంచేందుకు నా కొడుకుకు ఎప్పటికప్పుడు తగిన సూచనలను ఇవ్వటం, పొలంలో పనిచేసేందుకు ఇరుగుపొరుగు వారిని కూలీలను వచ్చేవిధంగా చేస్తాను.

నాభార్య వ్యవసాయపనులలో మరియు ఇంటివద్ద కోడలితో ఇంటి పనుల విషయంలో సహాయం చేస్తూ, మనువలు, మనవరాళ్ళను చూసుకుంటుంది. నా పెద్ద కొడుకు వ్యవసాయ పనులతోపాటు, సీజన్ లేని సమయంలో ఉపాధిహామీ పనులకు వెళ్తుంటాడు. నా చిన్న కొడుకు ప్రతి 2-3 నెలలకొకసారి హైదరాబాద్ నుండి వస్తుంటాడు.

నా కుటుంబానికి సరిపడినన్ని కూరగాయలను మా పొలంలోనే పండిస్తున్నాము. నా భార్య మరియు కోడలు ఇద్దరు స్థానిక మహిళా సంఘంలో సభ్యులుగా ఉంటూ, వివిధ రకాలైన పనులలో పాల్గొంటారు. SHGల నుండి పొందిన రుణాలను వ్యవసాయ పెట్టుబడులకై ఉపయోగించి లబ్ధిని పొందాము.

**మీరు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి?**

ప్రధానంగా నేను వృద్ధాప్య కారణంగా కీళ్ళనొప్పులు, ఆస్తమాతో బాధపడుతున్నాను. మాకు సొంత ఇల్లు లేదు. సొంతంగా ఇల్లును నిర్మించుకోవడానికి కృషి చేస్తున్నాను.

**మీరు ప్రభుత్వం నుండి ఏమైనా లబ్ధి పొందారా?**

ప్రభుత్వం నుండి నేను వృద్ధాప్య పింఛను కింద నెలకు రూ.1000లు పొందుతున్నాను. వీటితోపాటు రేషన్ కార్డు, ఉపాధి జాబ్‌కార్డు, ఆధార్‌కార్డులను పొందాను.

**మీ భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

భవిష్యత్‌లో నా చిన్న కొడుకుకు వివాహం చేయాలనుకుంటున్నాను. అదేవిధంగా సొంత ఇల్లును నిర్మించుకోవాలనుకుంటున్నాను. ✷

## కమ్యూనిటీ లీడర్ సంభాషణ

### సభ్యులందరూ సాధికారత పొందాలి...

**మీ గురించి చెప్పండి?**

నా పేరు డి. జయమ్మ, వయస్సు 55 సం॥రాలు. నేను 2వ తరగతి వరకు చదువుకున్నాను. మా స్వస్థలం మరిపెడ గ్రామం/మండలం, వరంగల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం. నా కుటుంబంలో నేను, నాభర్త, కూతురు మరియు ఇద్దరు కొడుకులు ఉంటాము. నా పెద్దకొడుకు బి.ఎడ్, చిన్న కొడుకు 10వ తరగతి మరియు కూతురు 10వ తరగతి వరకు చదువుకున్నారు. నా పిల్లలందరికి వివాహాలు చేశాను.

**మీరు ఏం పనిచేస్తారు? మరియు విధులు ఏంటి?**

నేను గత 3 సం॥రాలుగా మరిపెడ మండల సమాఖ్య(MMS)కు కార్యదర్శిగా పనిచేస్తున్నాను. నా విధి నిర్వహణలో భాగంగా కార్యవర్గంతో MMS సమావేశంను నెలలో 2 సార్లు ఏర్పాటుచేసి, ఎజెండాను రూపొందించి, చర్చించటం జరుగుతుంది. MMS సమావేశానికి సంబంధించిన డాక్యుమెంట్లపై విధిగా సంతకాలు చేయడం, బ్యాంక్ అకౌంట్‌ను ఆఫీస్‌బేరర్లతో నిర్వహించడం, సభ్యులతో కలిసి రుణాలను తిరిగి చెల్లింపులు సక్రమంగా జరిపేలా చూడటం, గ్రామైక్య సంఘాల(VO)లో ఏమైన సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేలా కృషిచేస్తాను.

MMS అధ్యక్షురాలు జిల్లా సమాఖ్య(ZS)కు ఏమైన అనివార్యకారణాలతో హాజరు కాకపోతే కార్యదర్శిగా నేను హాజరవుతాను. మండల సమాఖ్యకు మరియు జిల్లా సమాఖ్యకు సమన్వయం చేస్తుంటాను.

**మీరు మండల సమాఖ్యకు కార్యవర్గంలో ఎలా ఎన్నికయ్యారు?**

నేను MMSలో కార్యదర్శిగా ఎంపికకాకముందు స్వర్ణాంధ్ర మహిళా స్వయం సహాయక సంఘం (SHG)లో అధ్యక్షురాలిగా పనిచేశాను. ఆ తర్వాత ఆశాజ్యోతి VOలో అధ్యక్షురాలిగా మరియు 2005-2008 సం॥రంలో MMSకు అధ్యక్షురాలిగా కూడా పనిచేశాను.

**మీ విధి నిర్వాహణలో మీ సంఘ అభివృద్ధికి ఏవిధమైన కృషిచేశారు?**

మేము ప్రతి సం॥రం మండల పరిధిలో ఇందిరా క్రాంతి పథం (IKP) కార్యక్రమంను నిర్వహిస్తున్నాము. తద్వారా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (DRDA) నుండి రూ.2,80,000/- కమీషన్‌ని పొందాము. ఇట్టి మొత్తాన్ని VOలకు సామాజిక పెట్టుబడి నిధి (CIF) క్రింద జమచేశాము.

**మీరు ప్రభుత్వం నుండి ఏమైనా లబ్ధి పొందారా?**

నేను ప్రభుత్వం రేషన్ కార్డు, ఓటర్‌కార్డు మరియు ఆధార్‌కార్డులను పొందాను.

**మీ భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

భవిష్యత్‌లో మా MMS ద్వారా మహిళలందరు సామాజికంగా, ఆర్ధికంగా సాధికారత సాధించేలా చూడటం, ప్రభుత్వ పథకాలను ప్రజలందరికి చేరుకునేలా చూడటం తద్వారా జీవనోపాధులను మెరుగుపరచుకొని సుస్థిర అభివృద్ధిని సాధించేలా చూడాలనుకుంటున్నాను. ✸

## కమ్యూనిటీ వర్కర్ సంభాషణ

### ప్రభుత్వం మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలి....

**మీ గురించి చెప్పండి?**



నా పేరు కొండపు జయలక్ష్మి, వయస్సు 38 సం॥రాలు. నేను 10వ తరగతి వరకు చదువుకున్నాను. నేను నా కుటుంబంతోపాటు శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, గరుడఖండి గ్రామంలో నివసిస్తున్నాను. మా కుటుంబంలో నేను, నాభర్త మరియు ఒక కొడుకు ఉంటాము. నా భర్త ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తాడు.

**మీరు ఏమి పనిచేస్తున్నారు? ఈ ఉద్యోగం ఎలా పొందారు?**

నేను 2009 సం॥రం నుండి ఫిమెల్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (F-MPHA)గా పనిచేస్తున్నాను. దీనికిగాను నెలకు రూ.11,500/-లు జీతంగా పొందుతున్నాను. నేను 10వ తరగతి పూర్తయిన తరువాత (2000 సం॥రంలో) ANM శిక్షణకు దరఖాస్తు చేసి, గ్రేస్ ఇనిస్టిట్యూట్, మచిలీపట్నంలో 18 నెలల పాటు శిక్షణ మరియు సర్టిఫికెట్ పొందాను. తరువాత ప్రభుత్వం కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాల జాబితా వెలువడటంతో నేను దరఖాస్తు చేసుకొని తరవాత ఎంపికయ్యాను.

**మీ ఉద్యోగ నేపథ్యం చెప్పండి?**

నేను ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా, పలాస మునిసిపాలిటీలో గల తాళభద్ర, నీలాపురం మరియు అంతరకుద్ద గ్రామాలలో పనిచేస్తున్నాను. నేను చిన్నబాదాం ఉపకేంద్రం మరియు వెంకటాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్నాను.

ప్రతినెల జనన-మరణాలు నమోదుచేసి, నివేదికను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి చేరవేస్తాను. పుట్టిన పిల్లలకు టీకాలు మరియు గర్భిణీలకు టీటీ ఇంజక్షన్లు ఇస్తాను. గర్భిణీల మరియు పిల్లల బరువులు చూసి, గర్భిణీలకు ఐరన్ మాత్రలు ఇస్తాను. సంవత్సరానికి ఒక సారి 1వ, 6వ మరియు 10వ తరగతి పిల్లలకు రోగనిరోధకశక్తిని పెంచే టీకాలు వేస్తాను. ప్రతినెల గ్రామంలో గల గర్భిణీలు, చిన్నపిల్లలు, బాలింతలు మరియు ఇతరుల యొక్క ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తాను. ఏడాదికి ఒకసారి గ్రామంలో అందరికి ఫైలేరియా మాత్రలు ఇస్తాను. అలాగే చిన్న పిల్లలకు కడుపులో ఉండే నట్టలకు మాత్రలు ఇస్తాను. ప్రతి సం॥రం ఫిబ్రవరి, మార్చినెలలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తాను. గర్భిణీలకు ప్రసూతి సమయంలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తాను. ప్రతినెల 22వ తేదీన సమీక్ష సమావేశానికి అన్ని నివేదికలతోపాటు హాజరవుతాను. అలాగే ఆశావర్కర్ల సమావేశానికి హాజరవుతాను.

**మీ ఉద్యోగ నిర్వహణలో ఏమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారా?**

నాకు ఉద్యోగ నిర్వహణలో ఇప్పటి వరకు ఎలాంటి ఇబ్బందులు రాలేవు. కానీ నేను పోలియో బాధితురాలిని. కాబట్టి గ్రామాలకు నడుచుకొని వెళ్ళినప్పుడు, ఎక్కువ సేపు నిలబడినప్పుడు నాకు చాలా ఇబ్బందిగా ఉంటుంది.

**మీరు ప్రభుత్వం నుండి ఏమైనా లబ్ధి పొందారా?**

నేను ప్రభుత్వం నుండి ఇందిరమ్మ పథకం కింద ఇల్లును నిర్మించుకున్నాను. వీటితోపాటు రేషన్ కార్డు మరియు ఆధార్‌కార్డులను పొందాను.

**భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

నేను ఇంతకాలం పనిచేసినందుకు భవిష్యత్‌లో ప్రభుత్వంవారు నన్ను ANMగా రెగ్యులరైజ్ చేస్తే బాగుంటుందని నా కోరిక. ✸

## అభివృద్ధి కార్యకర్త సంభాషణ

# పేదలను వ్యాపారాలు చేసుకొనేలా చూడాలి...

**మీ గురించి చెప్పండి?**

నాపేరు బి. రాజేశ్వర్, వయస్సు 51 సం॥రాలు. నేను డిగ్రీ వరకు చదువుకున్నాను. మా స్వగ్రామం ఉల్లిపిట్ట, తిర్యాణి మండలం, ఆదిలాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం. నా కుటుంబంలో నేను, నాభార్య, ఇద్దరు కొడుకులు మరియు ఒక కూతురు ఉంటాము. నా పెద్దకొడుకు డిగ్రీ పూర్తిచేసి ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడు. చిన్నకొడుకు డిగ్రీ చదువుతున్నాడు. కూతురు 10వ తరగతి చదువుతుంది.

**ప్రస్తుతం మీరు ఎక్కడ పనిచేస్తున్నారు? అభివృద్ధి రంగంలోకి మీరు ఎలా వచ్చారు?**

ప్రస్తుతం నేను ఆదిలాబాద్ జిల్లాలోని తిర్యాణి, సిర్పూర్ (ఉట్నూర్) మండలాలలోని మండలం మహిళా సమాఖ్య (MMS)లకు క్లస్టర్ కో-ఆర్డినేటర్(CC)గా పనిచేస్తున్నాను. నెలకు రూ.15000/-లు జీతంగా పొందుతున్నాను.

**మీ పని నేపథ్యం గూర్చి చెప్పండి?**

ప్రస్తుతం నేను గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (SERP) ఏర్పాటు చేసిన కృషి కార్యక్రమంలో 'వ్యవసాయేతర వ్యాపారాల'కు సంబంధించి ప్రాజెక్టులో CCగా పనిచేస్తున్నాను. ఈ కార్యక్రమాన్ని ఆదిలాబాద్ జిల్లాలోని తిర్యాణి, సిర్పూర్ మండలాల్లో CCగా సమన్వయం చేస్తున్నాను.

ప్రస్తుతం నేను 872 స్వయం సహాయక సంఘాలు (SHG), 59 గ్రామైక్య సంఘాలు (VO), 2 మండల సమాఖ్య(MMS)లు, 2 గిరిజన SHGలు మరియు మిశ్రమ కమ్యూనిటీతో ఏర్పడిన SHGలతో పనిచేస్తాను.

ఆయా మండలాల్లో పేదల ద్వారా ఎంటర్‌ప్రైజెస్ ప్రారంభించేముందు జీవనోపాధుల పెంపుదలకు కార్యాచరణ ప్రణాళిక (LEAP) చేస్తాము. దీని ద్వారా గ్రామంలో జీవనోపాధులను అధ్యయనం చేస్తాము. ప్రస్తుతం ఆయా గ్రామాలలో ఉన్న జీవనోపాధులు, వ్యాపారాలు మరియు ఇంకా ఏమైనా జీవనోపాధులకు అవకాశం ఉన్నటువంటి వ్యాపారాలను గుర్తించటం. చివరగా ఔత్సాహిక వ్యాపారవేత్తలకు అవకాశమును కల్పించే విధంగా చూస్తాను.

ముఖ్యంగా ఆయా గ్రామాలలో ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తలు కిరాణా దుకాణాలు, పిండిగిండ్రీలు, బట్టల దుకాణాలు, లేడీస్ ఎంపోరియంలు ఏర్పాటు చేసుకొని జీవనోపాధులు పొందుతున్నారు.

కృషి కార్యక్రమం ద్వారా వ్యవసాయేతర ఎంటర్‌ప్రైజెస్‌కు ఏర్పాటు చేసుకునేందుకు SHGలకు అవకాశం కల్పించటం జరిగింది. దీనికిగాను మేము SHGలకు మాధ్యమంగా ఉండి పనిచేస్తున్నాము. ప్రభుత్వం సూచనల మేరకు ప్రతి మండల కేంద్రంలో కృషి నోడల్ స్టోర్‌ను ఏర్పాటుచేసి ఔత్సాహిక వ్యాపారవేత్తలకు వ్యవసాయేతర ఎంటర్‌ప్రైజెస్‌ను నెలకొల్పేందుకు కావలసిన సూచనలను సలహాలను ఇస్తాము. అంతేగాకుండా మహిళా వ్యాపారవేత్తలకు హోల్‌సేల్ మార్కెట్‌లతో అనుసంధానం జరిగేలా చూడటం. తద్వారా నూతన ఔత్సాహిక వ్యాపారవేత్తలకు, అనుభవలేమి వారికి నోడల్ ఏజన్సీ సహాయ సహకారాలను అందిస్తుంది.

మహిళా ఔత్సాహిక వ్యాపారవేత్తలకు రుణాలను మంజూరు చేసేక్రమంలో సదరు SHG సభ్యురాలుగా ఉండి వారి పొదుపులను, రుణాల తిరిగి చెల్లింపులు బ్యాంకులకు గల అనుసంధానం తీరుతెన్నులను చూడటం, SHG సమావేశ తీర్మానాలను VOకు పంపించడం, ఆ తరువాత VO వాటిని పరిశీలించి కృషి కార్యాక్రమం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ (APM)కు పంపిస్తాను. చివరగా APM-VOల ద్వారా SHGలకు రుణాల మంజూరు చేయటం జరుగుతుంది. ఇప్పటి వరకు 27 గ్రామాలలోని 71 SHGలకు రూ.28,07,000ల రుణాలను మంజూరు చేయటం జరిగింది.

ఆ తర్వాత నూతన ఔత్సాహిక వ్యాపారవేత్తలు పొందిన రుణాలతో నూతన వ్యాపారాలను ఏర్పాటుచేసుకోవటం, వాటి పనితీరును నిశితంగా పరిశీలించటం, వ్యాపారం బాగా కొనసాగినట్లయితే వారి అవసరాల మేరకు సంబంధిత ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక నుండి నిధులు మంజూరు చేసేలా చూడటం జరుగుతుంది.

VOలకు సంబంధించిన వివరాలను ఇంటర్నెట్‌లో ఎప్పటికప్పుడు పొందుపర్చి ప్రధాన కార్యాలయంనకు పంపించటం, దీనికి మండల స్థాయిలో వివిధ శాఖల సహాయ సహకారాలను తీసుకోవడం, సంబంధిత నివేదికలను APMకు ఆన్‌లైన్ ద్వారా పంపించడం జరుగుతుంది. చివరగా వాటిని SERPకు పంపించడం జరుగుతుంది. అంతేగాకుండా ప్రభుత్వం నిర్వహించే వివిధ కార్యక్రమాలలో పాల్గొంటాను.

**మీరు అభివృద్ధి రంగంలోకి ఎలా వచ్చారు?**

నేను గతంలో వ్యవసాయం చేసేవాడిని. 2000 సం॥రంలో వెలుగు ప్రాజెక్టు ద్వారా కమ్యూనిటీ కార్యకర్త(CA)కు సంబంధించి పేపర్లో ఉద్యోగ ప్రకటన రావటంతో నేను దరఖాస్తు చేసి, ఇంటర్వ్యూ ద్వారా CAగా ఎంపికయ్యాను. ఒక ఏడాది వరకు అక్కడ పనిచేశాను. ఆ తరువాత 2014లో తిర్యాణి మండల మినీ CCగా పనిచేశాను. ఆ తరువాత 2009లో అదే మండలంలో CCగా పదోన్నతి చెందాను. ఆ తరువాత 'ఉన్నతి', సంస్థల నిర్మాణం (IB)నకు గాను ఆసిఫాబాద్ CCగా పదోన్నతి చెందాను.

**మీ ఉద్యోగ నిర్వహణలో పాల్గొన్న శిక్షణలను గూర్చి చెప్పండి?**

నేను 2004లో రెబ్బన మండలంలో CAకు సంబంధించి వారం రోజులు శిక్షణ పొందాను. అదేవిధంగా 2006లో ఉట్నూర్‌లో SHG సంస్థల నిర్మాణంకు CCగా వారం రోజులు శిక్షణను పొందాను. ఇట్టి శిక్షణను రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్ సమీక్షించారు. ఆ తరువాత 2011లో హైదరాబాద్‌లోని రామంతాపూర్‌లో నిరుపేదల అభివృద్ధికి సంబంధించి వారం రోజుల శిక్షణను జిల్లా ప్రాజెక్టు మేనేజర్ల చేత పొందాను. 2016 ఫిబ్రవరిలో రాష్ట్ర పంచాయతీరాజ్ అభివృద్ధి సంస్థలో కృషి కార్యక్రమంకు సంబంధించి శిక్షణను పొందాను.

**మీ పనిలో భాగంగా ఏమైన సమస్యలను ఎదుర్కొన్నారా?**

నేను తిర్యాణి మండల CCగా పనిచేస్తున్నప్పుడు వర్షాకాల సీజన్‌లో మండల సమాఖ్యలో సమావేశం జరిపిన అనంతరం సాయంత్రం తిరిగి మా గ్రామానికి వస్తుండగా నది ప్రవాహం ఎక్కువకావడంతో అక్కడే నిలిచిపోయాను. మా గ్రామానికి సరైన సౌకర్యాలు లేకపోవడంతో ఇట్టి అవాంతరాలు చాలా ఏర్పడుతున్నాయి.

**మీ ప్రాజెక్టు నుండి ఏమైనా గుర్తింపు పొందారా?**

నేను 2006లో మండల పరిషత్ కార్యాలయంలో ఉత్తమ CCగా అవార్డును పొందాను. 2016 గణతంత్ర దినోత్సవం రోజున జిల్లా ప్రాజెక్టు అధికారి చేత ఉత్తమ CCగా అవార్డును పొందాను.

**మీ భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

భవిష్యత్‌లో నేను మా గ్రామంలో 50 మంది పేద ప్రజలను ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా చేయాలనుకుంటున్నాను. అదేవిధంగా మా పిల్లలు మంచి ఉద్యోగంలో స్థిరపడాలని కోరుకుంటున్నాను. ✸

ఫోకస్

# చిన్న పశుగణం

## (కోళ్ళు, బాతులు, మేకలు, గొర్రెలు, పందులు మొ.వి)

*భారతదేశం ప్రపంచంలోనే పశుగణం అత్యంత ఎక్కువగా కలిగిన దేశంగా ప్రసిద్ధి చెందింది. గ్రామీణ పేదప్రజలు, మరీ ముఖ్యంగా భూమిలేని నిరుపేదలు, చిన్న, సన్నకారు రైతులు, మహిళల జీవితాల్లో చిన్న పశుగణం ఒక ముఖ్య పాత్రను పోషిస్తోంది. అంతే కాకుండా చిన్న పశువులు జాతీయ ఆర్ధిక వ్యవస్థలోనూ, దేశ సామాజిక ఆర్థికాభివృద్ధిలోనూ ఒక ముఖ్య భూమికను పోషిస్తున్నాయి. FAO అంచనాల ప్రకారం, 2005లో ప్రపంచంలో ప్రధాన పశుగణం సంఖ్య 1,059.8 మిలియన్ల గొర్రెలు, 790 మిలియన్ల మేకలు, 943.8. మిలియన్ల పందులు, ఒక బిలియన్ బ్రాయిలర్ కోళ్లుగా ఉంది. కోట్లాదిమంది ప్రజలకు ఇవి పోషకాహారాన్ని అందించడంతో పాటు, పశుగణం కుటుంబాలకు అదనపు ఆదాయాన్ని సమకూర్చి పెడుతూ, గ్రామీణ రంగంలో ఉపాధి అవకాశాలను సృష్టిస్తోంది.*





భారతదేశం ప్రపంచంలోనే పశుగణం అత్యంత ఎక్కువగా కలిగిన దేశంగా ప్రసిద్ది చెందింది. గ్రామీణ పేదప్రజలు, మరీ ముఖ్యంగా భూమిలేని నిరుపేదలు, చిన్న, సన్నకారు రైతులు, మహిళల జీవితాల్లో చిన్న పశుగణం ఒక ముఖ్య పాత్రను పోషిస్తోంది. అంతే కాకుండా చిన్న పశువులు జాతీయ ఆర్థిక వ్యవస్థలోనూ, దేశ సామాజిక ఆర్థికాభివృద్ధిలోనూ ఒక ముఖ్య భూమికను పోషిస్తున్నాయి. FAO అంచనాల ప్రకారం, 2005లో ప్రపంచంలో ప్రధాన పశుగణం సంఖ్య 1,059.8 మిలియన్ల గొర్రెలు, 790 మిలియన్ల మేకలు, 943.8. మిలియన్ల పందులు, ఒక బిలియన్ బ్రాయిలర్ కోళ్లుగా ఉంది. కోట్లాదిమంది ప్రజలకు ఇవి పోషకాహారాన్ని అందించడంతో పాటు, పశు గణం కుటుంబాలకు అదనపు ఆదాయాన్ని సమకూర్చి పెడుతూ, గ్రామీణ రంగంలో ఉపాధి అవకాశాలను సృష్టిస్తోంది.

చిన్న పశుగణం అంటే వ్యవసాయ నేపథ్యంలో లాభాల కొరకు లేదా జీవిక కొరకు మన పెరటిలో పెంచుకునే పశువులు లేదా పక్షులు. మేకలు, గొర్రెలు, పందులు, గాడిదలు, గుర్రాలు, జడలబర్రెలు, కోళ్లు, బాతులు మొదలైనవి. ఇవి పాలు, మాంసం, ఉన్ని, గుడ్లు, చర్మము, ఎరువులు, రవాణా, మనుషులకు ఆసరా, వినోదం, పరిశోధనలు, ఆటలు, భద్రత తదితర అవసరాలు తీరుస్తాయి. ప్రపంచవ్యాప్తంగా ఇలా మనుషులు పెంచే పశుగణం ఒకదేశం నుంచి మరో దేశానికి విభిన్నంగా ఉంటుంది. అవి వాతావరణం, వినియోగదారుల అవసరాలు, స్థానిక జంతువులు, సాంప్రదాయాలు, నేల స్వభావం మొదలైన వాటి మీద ఆధారపడి ఉంటాయి.

భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక పశుగణం కలిగిన దేశం. దేశంలోని 600,000 గ్రామాలలో సుమారు 100 మిలియన్ కుటుంబాలకు చెందిన రైతులు చాలా తక్కువగా తెలిసిన జడలబర్రెలు, మిథున్ లాంటి అతి తక్కువగా తెలిసిన జంతువుల నుంచి అతి ప్రాముఖ్యత కలిగిన పెరటిలో కోళ్ల పెంపకం వరకు అనేక రకాల పశుగణాన్ని పెంచుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో 73% ప్రజలు ఏదో ఓ రకమైన పశువులు పెంచుకుంటారు. వాటి ఉపయోగాన్ని బట్టి వీటిని మూడు రకాలుగా విభజించవచ్చు - పాలిచ్చే జంతువులు; మాంసం కోసం పెంచే జంతువులు మరియు గుడ్లు పెట్టే జంతువులు; వ్యవసాయం మరియు రవాణాకు ఉపయోగపడే జంతువులు. చిన్న పశుగణాన్ని ఎక్కువగా మాంసం, గుడ్లు, ఉన్ని, చర్మం కోసం పెంచడం జరుగుతుంది.

కోళ్ల పెంపకం నుంచి మనకు ప్రొటీన్లు అతి చవకగా లభిస్తాయి. గత మూడు దశాబ్దాల కాలంలో ఇది పెరటి పెంపకం నుంచి అతి వేగంగా ఒక పరిశ్రమగా అభివృద్ధి చెందింది (అనానిమస్, 2015). నేడు మన దేశంలో వ్యవసాయ రంగానికి సంబంధించి అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో పౌల్ట్రీ రంగం ఒకటి. మొత్తం గుడ్ల ఉత్పత్తిలో కోడిగుడ్లు 94% ఉండగా, బాతు గుడ్లు, ఇతర పక్షుల గుడ్లు 3 శాతంగా ఉన్నాయి. ఇటీవల భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాలలో ఎన్నో ఏళ్లుగా నిర్వహిస్తున్న పెరటి కోళ్ల పెంపకానికి ఒక క్రమబద్ధమైన ప్రాధాన్యతనివ్వడం జరిగింది. మనదేశంలో పెరటి కోళ్ల పెంపకంలో - స్థానిక జాతులను పెంచడం, తగిన ఉత్పాదక సామర్థ్యం లేని జాతులు మొదలైన లోటుపాట్లున్నాయి.

స్థానిక పక్షుల ఉత్పత్తి సామర్థ్యం ఏడాదికి, పక్షికి కేవలం 70-80 గుడ్లు మాత్రమే. వాటి మాంసం ఉత్పత్తి కూడా చాలా తక్కువ. అందువల్ల సాంప్రదాయ రైతుల సామాజిక ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడానికి, పెరటిలో కోళ్ల పెంపకం తక్కువ ఖర్చు కలిగిన అనువైన పరిశ్రమ. కానీ ఎక్కువ లాభం ఉంటుంది. దీంతోపాటు వీటి ద్వారా పేదలలో ప్రోటీన్ లోపాలను అరికట్టవచ్చు.

భారతదేశంలో గుడ్ల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. దేశం మొత్తంలో జరుగుతున్న గుడ్ల ఉత్పత్తిలో 32% గుడ్లు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయి. రెండో స్థానంలో ఉన్న తమిళనాడు 17.1% గుడ్లను ఉత్పత్తి చేస్తోంది. 6.8% గుడ్ల ఉత్పత్తితో పశ్చిమబెంగాల్ మూడోస్థానంలో ఉంది. మహారాష్ట్ర, హర్యానా, పంజాబ్, కర్నాటక, ఒడిషా, కేరళ, ఉత్తరప్రదేశ్‌లు 6.5, 6, 5.4, 5.3, 3.3, 3.2, 2.4 శాతంతో తర్వాత స్థానాల్లో ఉన్నాయి.

దేశంలో పర్వత ప్రాంతాలు, కరువుబారిన పడిన ప్రాంతాలు, ఎడారి ప్రాంతాలకు చెందిన బలహీన వర్గాల ప్రజలు ప్రధానంగా గొర్రెల పెంపకం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. మనదేశంలో సుమారు 61.5 మిలియన్ల గొర్రెలున్నాయి. ఇతర జంతువులు జీవించలేని తక్కువ చెట్లు ఉన్న చోట కూడా గొర్రెలు జీవించగలుగుతునాయియి. గొర్రె పేడ నేల సారాన్ని పెంపొందింపజేస్తుంది. వాటిని పొలాల్లో వదలడం వల్ల రైతులకు అదనపు ఆదాయం కూడా దక్కుతుంది. సమాజంలో భూమి లేని, లేదా పొలమున్నా దాని మీద ఏడాది పొడవునా స్థిరమైన ఆదాయం లభించని బలహీన వర్గాలకు చెందిన వారు ప్రధానంగా గొర్రెల పెంపకాన్ని చేపడుతున్నారు. గొర్రెలను ఎక్కువగా పెంచే ప్రాంతాలు, మరీ ముఖ్యంగా వాయువ్య రాజస్థాన్‌కు చెందిన జిల్లాలలో గడ్డి, నీరు ఏడాదిలో కేవలం కొన్ని నెలల పాటే లభిస్తుండడం వల్ల, గొర్రెల కాపరులు సంచార జీవితాన్ని గడుపుతున్నారు.

నెమరు వేసే జంతువులలో పేద ప్రజలు పెంచుకునే వాటిలో మేకలు ముఖ్యమైనవి. ఇతర పశువులతో పోలిస్తే గత నాలుగు దశాబ్దాల కాలంలో మేకల సంఖ్య అతి వేగంగా పెరిగింది. ప్రస్తుతం దేశంలో సుమారు 124.4 మిలియన్ల మేకలు ఉన్నాయని అంచనా. దేశంలోని అనేక ప్రాంతాలలో గొర్రెలు, మేకల ధరలను వాటిని నిజంగా విక్రయించడానికి ముందే ఒప్పందం చేసుకునే అలవాటు ఉంది. దీని వల్ల పేదలు తమ పశువుల నుంచి తగిన ఆదాయం పొందలేకపోతున్నారు. చాలా మంది తమ పశువులను ఆరు నెలల వయసులో 10-12 కిలోల వయసున్నప్పుడు



విక్రయిస్తున్నారు. అయితే నిజానికి అవి 25-30 కిలోలు బరువు తూగినప్పుడు విక్రయిస్తేనే మంచి లాభం ఉంటుంది. గొర్రెల కాపరులు ఇలా తక్కువ వయసులోనే వాటిని అమ్ముకోవడానికి ప్రధాన కారణం వారికి రుణసదుపాయం లేకపోవడం. వారు రుణాల కొరకు వ్యాపారుల మీద ఆధారపడాల్సి రావడం.

భారతదేశంలో గొర్రెలు, మేకలను ప్రధానంగా మాంసం, ఉన్ని కోసం పెంచడం జరుగుతోంది. అయితే దేశంలో గొర్రెల సంఖ్య ఎంత పెరిగినప్పటికీ ఉన్ని ఉత్పత్తి మాత్రం 45 మిలియన్ కిలోల వద్దే స్థిరంగా ఉంది. దీనిలో 4 మిలియన్ల కిలోల ఉన్ని నాణ్యమైనది కాగా, మిగతాది మధ్య తరగతి లేదా ముతక ఉన్ని. అయితే దేశంలో ఇంకా 35 నుంచి 40 మిలియన్ కిలోల ఉన్ని అవసరముంది. దీనిని దిగుమతుల ద్వారా సమకూర్చుకోవడం జరుగుతోంది. దేశంలో మాంసం మార్కెట్ కూడా సంతృప్తికరంగా లేదు. దేశంలో సుమారు గొర్రెల్లో 36శాతాన్ని, మేకల్లో 41 శాతాన్ని మాంసం కోసం వధించడం జరుగుతోంది. సామాజిక కారణాల రీత్యా దేశంలో కొన్ని ప్రాంతాలలో గోమాంసంపై నిషేధం ఉంది. బర్రెలు, పంది మాంసం వినియోగం కూడా పరిమితంగానే ఉంది.

అదే విధంగా మన దేశం నుంచి ఎగుమతి అవుతున్న మాంసం కూడా తాజాగా ఉన్నా, దానికి చాలా తక్కువగా అదనపు విలువ జోడింపు జరగడం వల్ల ఎగుమతి చెప్పుకోదగినంతగా లేదు. పశుసంపత్తి విభాగంలో దేశంలో ఎక్కువ మందికి ఉపాధి లభిస్తున్నది కోళ్ల పెంపకం ద్వారానే. భారత కోళ్ల పెంపకం పరిశ్రమ పెరటి నుంచి ఒక క్రమబద్ధమైన శాస్త్ర-సాంకేతిక వాణిజ్య పరిశ్రమగా రూపాంతరం చెందింది. దేశంలో కోళ్ల పెంపకం పరిశ్రమ 70% సంఘటిత రంగంలోనే ఉంది. మిగతా 30 శాతం అసంఘటిత రంగం నుంచి ఉత్పత్తి అవుతోంది. దేశంలో సుమారు 2 మిలియన్ల మందికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఈ రంగం వల్ల ఉపాధి లభిస్తోంది. అంతే కాకుండా సగటు తలసరి వినియోగం ఒక గుడ్డు కానీ 50 గ్రాముల కోడి మాంసం లెక్కన పెరిగినట్లైతే దాని వల్ల మరో 20 నుంచి 25 వేల మందికి ఉపాధి లభిస్తుందని అంచనా.

ఈ రంగం ద్వారా నైపుణ్యం లేని వారికి, మహిళలకు కూడా ఉపాధి లభిస్తోంది. తద్వారా దుర్భల పరిస్థితుల్లో ఉన్నవారు కూడా ఆదాయం పొందగలుగుతున్నారు. నేడు మన దేశం ప్రపంచంలోనే గుడ్ల ఉత్పత్తిలో నాలుగో స్థానంలో, బ్రాయిలర్ ఉత్పత్తిలో 19వ స్థానంలో ఉంది. దేశంలో నేడు గుడ్ల ఉత్పత్తి ఏడాదికి 45,200 మిలియన్లు, కోడి మాంసం ఉత్పత్తి 2.0 మిలియన్ టన్నులు ఉందని అంచనా. పౌల్ట్రీ ఉత్పత్తులు నేడు భారీగా పెరిగినా అది ప్రధానంగా వాణిజ్యపరమైన పౌల్ట్రీ యూనిట్ల నుంచే జరుగుతోంది. గ్రామీణ కుటుంబాలకు చెప్పుకోదగిన అదనపు ఆదాయం లభించే పెరటిలో కోళ్ల పెంపకంపై ఎక్కువ దృష్టి సారించడం లేదు.

దేశంలోని ఈశాన్య ప్రాంతంలో, మరీ ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో పందుల పెంపకం ఒక ముఖ్యమైన వృత్తిగా ఉంటోంది. ఈ ప్రజల ఆహార అలవాట్లలో పంది మాంసం ముఖ్యమైనదిగా ఉంటూ వస్తోంది. దేశంలో సుమారు 128 లక్షల పందులు ఉండగా, వాటిలో 14.5 శాతం పందులు గ్రేడెడ్ రకానికి మరియు విలక్షణ జాతికి చెందినవి. దేశంలో సుమారు 158 పందుల పెంపకం ఫారాలను రాష్ట్ర/కేంద్రపాలిత ప్రభుత్వాలే నిర్వహిస్తున్నాయి.

అయితే పందుల ఉత్పత్తి చిన్న తరహా పరిశ్రమ. కేవలం పెరటికే పరిమితమైనది, మరియు మార్కెట్‌పై ఆధారపడిన పరిశ్రమ. దీనికి తక్కువ పెట్టుబడి అవసరం. ఇది ప్రధానంగా కుటుంబం, మరీ ముఖ్యంగా మహిళల శ్రమ మీద, స్థానిక ఉత్పాదకాల మీద ఆధారపడి ఉంటుంది. చిన్న తరహా పరిశ్రమ అయినప్పటికీ, (సాధారణంగా ఒకటి నుంచి ఐదు పందులు) పందుల పెంచే కుటుంబాలకు ఆదాయం బాగానే ఉంటుంది. పందుల అమ్మకం వల్ల వచ్చే ఆదాయంతో కుటుంబం, పెంపకం ఖర్చులు గిట్టుబాటు కావడమే కాకుండా, కుటుంబంలోని మహిళలకు ఆదాయపరంగా కొంత వెసులుబాటు లభిస్తుంది.

పశువులను పెంచే వారు దేశంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఆధునిక పశుపోషక సేవలు, మరీ ప్రత్యేకించి వెటర్నరీ సేవలు వారికి చాలా తక్కువగా అందుతున్నాయి. వారికి కల్పిస్తున్న మార్కెట్





సదుపాయాలు కూడా అంతంత మాత్రంగానే ఉంటున్నాయి. వారి ఉత్పత్తులకు చాలా తక్కువ ధర లభిస్తోంది. చిన్నపాటి ఉత్పత్తిదారులు పశువులు కొనుక్కునేందుకు, వాటిని పెంచేందుకు రుణసదుపాయ సౌకర్యాలు సరిగా లేవు. మేకలు, పందులు, పెరట్లో పెంచే కోళ్లు చాలా వరకు అణగారిన వర్గాలే నిర్వహించుకుంటారు. వారికి అభివృద్ధిపరమైన/పరిశోధనాపరమైన సహకారం చాలా తక్కువగా లభిస్తోంది. ప్రతికూల వ్యవసాయ/పర్యావరణ పరిస్థితులను కూడా తట్టుకొనగలిగి, పేదలుండే పరిసరాల్లో కూడా పెరగగలిగే జంతువులు లభించడం లేదు.

సుస్థిరమైన ఆదాయం లభించడం, పట్టణీకరణ, ఆహార అలవాట్లలో మార్పులు, పోషకాహారంపై అవగాహన పెరగడం మూలంగా మాంసం, గుడ్లులాంటి పశు–ఆధారిత ఉత్పత్తులకు డిమాండ్ పెరిగింది. జాతీయంగా, అంతర్జాతీయంగా పశుఉత్పత్తి ఆధారిత ఉత్పత్తులకు డిమాండ్ పెరగడం వల్ల పశుసంపద ఉత్పత్తి, వాటి ఉత్పాదకతను పెంచాల్సిన అవసరముంది. భారత పశుగణ రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో పశువులకు అవసరమైన మేత మరియు దాణా సరఫరా ముఖ్యమైనది. ఇప్పటికే స్థలం కొరతను ఎదుర్కొంటున్న పేద కుటుంబాలు ఈ దాణా, మేత సమస్యల కారణంగా పశుపోషణ వృత్తిని వదిలిపెడుతున్నారు. మరీ ప్రత్యేకించి పెద్ద జంతువుల విషయంలో ఇది చాలా ఎక్కువగా ఉంది. పశువుల ఉత్పాదకత పెరగాలంటే వాటికి తగినంత నాణ్యమైన మేత, దాణా పెట్టాల్సి ఉంటుంది. ఇందుకోసం వ్యవసాయయోగ్యమైన భూమిలో కనీసం 10 శాతాన్ని దాణా పంటలకు వదిలిపెట్టాల్సి ఉంటుంది. పశువులు మేయడానికి అందుబాటులో ఉన్న ఉమ్మడి బంజరు భూముల విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలి. ఈ భూములను చిన్న పశువులను పెంచే యాజమాన్య బృందాలకు అప్పగించాలి.



డిమాండ్‌పరంగా అంతర్జాతీయ మార్కెట్లు చాలా ముఖ్యమైనవి. అందువల్ల వీటిని వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకొంటూ ఉత్పత్తిదారులకు మేలు జరిగేలా చూడాలి. దేశంలో పశువుల ఉత్పత్తులను ఎగుమతి చేసేందుకు చాలా అవకాశముంది. కానీ భారత్ WTO కింద ఉన్న స్వేచ్ఛా వాణిజ్య విధానాలను, మరీ ప్రత్యేకించి సానిటరీ, ఫైటోసానిటరీ విధానాలను సర్దుబాటు చేసుకోలేకపోతోంది. ఎగుమతులను ప్రోత్సహించేందుకు పశు సంబంధిత ఉత్పత్తులు/ఉప ఉత్పత్తుల ప్రాసెసింగ్ లైసెన్స్‌ను రద్దు చేసి, పశువులు, వాటి ఉత్పత్తులపై ఉన్న నిషేధాలను తొలగించాలి. ఎగుమతులు స్థిరంగా ఉండాలంటే, మార్కెటింగ్ చేయడానికి అనువుగా ఉన్న ఎంపిక చేసిన ప్రాంతాలలో వ్యాధులు సోకని ప్రదేశం, సేంద్రీయ వ్యవసాయం, పరిశుభ్రమైన తాగునీరు లభించేలా చూడాలి.

పశువుల ఉత్పత్తులతో ప్రయోజనాలు:

* పశుగణం చాలావరకు సన్నకారు పెంపకందారుల వద్దే ఉంటోంది.
* వాటిని పోషించడానికి అయ్యే ఖర్చు చాలా తక్కువ – వాటికి పెట్టే మేత చాలావరకు రైతుల పంటల్లో మిగిలిపోయినదే. పశువులు బంజరుభూముల్లోనే మేత మేసి, అక్కడే విసర్జిస్తాయి.
* భూమి అవసరం చాలా తక్కువ.
* ప్రకృతి విపత్తుల వల్ల తక్కువగా ప్రభావితమవుతాయి.
* పాలు, మాంసం రూపంలోని పశువుల ఉత్పత్తులు ఆహారం, పోషకాహారాలు అందిస్తున్నాయి.
* ఉప ఉత్పత్తులు – అదనపు ఆదాయం, ఉన్ని, గుడ్లు మొద.
* తక్కువ నాణ్యత కలిగిన పీచుపదార్థాన్ని ఎక్కువ నాణ్యత కలిగిన ప్రొటీన్‌లుగా మారుస్తాయి.
* అతి తొందరగా చేతికి అందే ఆదాయం
* ఆరంభ పెట్టుబడి చాలా తక్కువ.

అనేక ఏళ్లుగా ప్రభుత్వం పశువులకు సోకే కింక (రిండర్‌పెస్ట్), బ్లాక్ క్వార్టర్, హెమరాజిక్ సెప్టిసెమియా, ఆంత్రాక్స్, గాళ్లు (ఫుట్ అండ్ మౌత్) వ్యాధిలాంటి వాటిని అరికట్టడానికి ప్రయత్నిస్తోంది. దేశం నుంచి కింక వ్యాధిని నిర్మూలించడం జరిగింది. భారత్ దాని నుంచి విముక్తమయిందని ప్రపంచ పశు ఆరోగ్య సంస్థ (OIE) 2006లోనే ప్రకటించింది. అయితే ఇతర వ్యాధులు మాత్రం ఇంకా పశువుల ఉత్పత్తికి సవాళ్లు విసురుతూనే ఉన్నాయి. ఇటీవల పుట్టుకొస్తున్న పెస్టె డెస్ పెటిటిస్ ర్యూమినెంట్స్ (PPR), మూతివాపు, Sheep pox, Goat pox, స్వైన్ ఫీవర్ లాంటివి ఆర్థికంగా చాలా నష్టాన్ని కలుగజేస్తున్నాయి. పశువుల ఆరోగ్యం మరియు వాటి సంరక్షణకు ఉద్దేశించిన కార్యక్రమాలను అమలు చేయడానికి పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ వద్ద తగిన మౌలిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానం, మానవ వనరులు లేవు.

ఇక కోళ్ల పెంపకం పరిశ్రమ విషయానికి వస్తే, మెరుగైన నిర్వహణా పద్ధతులు, తగిన మోతాదులో పోషకాహారం, శాస్త్రీయ విధానంలో పెంపకం వల్ల బ్రాయిలర్ మరియు లేయర్ కోళ్లు రెండూ కూడా భారీగా ఉత్పత్తి సాధించగలుగుతున్నాము. ప్రభుత్వం ఇప్పుడు సంఘటిత రంగానికి సంబంధించిన విధానాలలో తక్కువ పాత్ర పోషిస్తూ, గ్రామీణ



కోళ్ల పరిశ్రమ అభివృద్ధికి సహకరించాల్సి ఉంటుంది.

పశుసంపత్తి వనరులు ఎక్కువగా కలిగి ఉన్న చిన్న పెంపకందారులు, ఉమ్మడి వనరుల నుంచి  పెద్ద స్థాయిలో మేత, దాణా మరియు నీటిని వినియోగించుకోవడం జరుగుతోంది. దీంతో పాటు ప్రభుత్వ భూపంపక విధానాల వల్ల, పలుకుబడి కలిగిన వారు బలవంతంగా ఆక్రమించుకోవడం చేత, తగిన నిర్వహణ లేకపోవడం చేత ఉమ్మడి సహజ వనరులు తగ్గిపోతూ వస్తున్నాయి.

వివిధ వర్గాలకు చెందిన కుటుంబాలకు ఉన్న పశువులను పరిశీలిస్తే, ఒక వాణిజ్యపరమైన కార్యకలాపంగా మారిన పశువుల పెంపకంలో వెనుకబడిన బలహీన వర్గాల వారు భూమి, దాణా, ఆహారం, నీరు వంటి వాటికి దూరం చేయబడుతున్నారు. అందువల్ల పశుగణ రంగం అభివృద్ధి చెందాలంటే ఉమ్మడి వనరుల నిర్వహణను మెరుగుపరచాల్సి ఉంటుంది.

జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో పశువుల ఉత్పత్తులకు డిమాండ్ పెరగడం కారణంగా గత రెండు దశాబ్దాల కాలంలో మన దేశంలోని పశుగణ రంగం విపరీతంగా అభివృద్ధి చెందింది. అయినా ఇంకా ఉన్న అవకాశాలను పరిశీలిస్తే ఈ అభివృద్ధి చాలా తక్కువనే చెప్పవచ్చు. ప్రస్తుతం ఉత్పత్తి దశలో ఉన్న పశుగణం మొత్తం దేశంలో కుటుంబ వృత్తిగానే కొనసాగుతోంది. దేశంలోని పేదలకు పశుగణం వల్ల వస్తున్న ఆదాయం అదనపు ఆదాయంగానే ఉంటోంది. అందువల్ల వారికి ఆర్థిక సాయం, మార్కెట్, మౌలిక సదుపాయాలు, సంస్థాగత నిర్మాణం, రవాణా, వ్యవసాయ అదనపు సేవలు, పశువైద్య సేవల విషయంలో అనేక రకాలుగా సహాయపడాల్సి ఉంది. పశుసంపదకు విలువ జోడింపు విషయంలో ఇంకా పెద్ద సంస్థలదే పై చేయిగా ఉంది. పేదలు కూడా ఈ రంగంలోకి ప్రవేశించేలా అవకాశాలు కల్పించాలి.

పశువుల ఉత్పత్తులు కేవలం నాణ్యమైన ఆహారంగా మాత్రమే కాదు, దానితో సమానంగా, అవి అభివృద్ధి చెందుతున్న దేశాలలో చిన్న రైతులకు విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు కొనడానికి ఆదాయ వనరుగా ఉపయోగపడుతున్నాయి.

పశుగణం విషయంలో గత మూడు దశాబ్దాలలో భారీ అభివృద్ధిని సాధించడం జరిగింది. వచ్చే 20 ఏళ్లలో ఈ రంగం ఇతర వ్యవసాయ అనుబంధ రంగాలకన్నా ఎక్కువ వేగంగా అభివృద్ధి చెందుతుందని అంచనా వేస్తున్నారు.

క్షేత్ర స్థాయిలో చూస్తే, పాలు, గుడ్లు, ఎరువు, మాంసంలాంటి పశువుల ఉత్పత్తులను సరాసరి విక్రయించడం వల్ల మాత్రమే కాకుండా అప్పుడప్పుడూ ఉన్నిని విక్రయించడం వల్ల, రవాణా సేవల వల్ల కూడా వాటి నుంచి అదనపు ఆదాయం లభిస్తుంది.

పశువుల వల్ల ఆర్థికపరమైన స్థిరత్వం లభిస్తుంది. ఒక కుటుంబానికి అవి ఆపద్ధర్మ నగదు నిల్వగా పని చేస్తూ, ద్రవ్యోల్బణ సమయంలో సహాయపడతాయి. మిశ్రమ పంట విధానంలో, పంట ఉత్పత్తితో ముడిపడిన ప్రమాదాలను పశువులు అరికడతాయి. 'ద్రవ్య సంపద'గా పరిగణించే పశువులను ఎప్పుడైనా అమ్ముకోవడానికి వీలుంది. మేకలు, గొర్రెలు, కోళ్లు, కుందేళ్ల పెంపకం, మరీ ప్రత్యేకించి పెరటి పెంపకం పేదలు, మరీ ప్రత్యేకించి మహిళలు, పిల్లలకు తాత్కాలిక ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది. పశువుల ఉత్పత్తి ప్రాసెసింగ్ రంగాన్ని కూడా ఒకానొక ఉపాధి కల్పనా రంగంగా, గ్రామీణ ప్రజలు పట్టణాల బాట పట్టకుండా నిలుపుతుందని గుర్తించడం జరిగింది. చిన్న తరహా పాల ప్రాసెసింగ్/మార్కెటింగ్‌కు ఎక్కువ మంది పని వాళ్లు అవసరమవుతారు. తద్వారా ఎక్కువ ఉపాధి అవకాశాలు లభిస్తాయి. మాంసం రంగం నుంచి కూడా ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఐక్యరాజ్య సమితి ప్రచురణలు మరియు FAO ప్రాజెక్టుల అనుభవాల నుంచి చిన్న, మధ్యతరహా జంతువధ శాలలు, మాంసం ప్రాసెసింగ్ కార్యకలాపాలకు అవసరమైన పనివాళ్ల సంఖ్యను అంచనా వేయడం జరిగింది.

పశుగణం జనాభా - పెరుగుదల ట్రెండ్స్

| | 2007 (Millions) | 2012 (Millions) | % Change |
|---|---|---|---|
| పశువులు | 199.07 | 190.90 | -4.10 |
| గేదెలు | 105.34 | 108.70 | 3.19 |
| మేకలు | 140.53 | 135.17 | -3.82 |
| గొర్రెలు | 71.55 | 65.06 | -9.07 |
| ఒంటెలు | 0.517 | 0.400 | -22.63 |
| పందులు | 11.13 | 10.29 | -7.54 |
| కుక్కలు | 19.08 | 11.67 | -38.85 |
| గుర్రాలు | 0.612 | 0.625 | 2.12 |

# - Excluding Stray Dogs

Source: 19th Livestock Census Report by DAHD, Govt.of India
Report released in June 2014

© 2015 HyPro Group www.hyprofoods.com www.animalhealthindia.com

రుణాలు, బ్యాంకింగ్ సేవలు, బీమా సేవలు లేని అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలలో పశుసంపద ఒక ముఖ్యమైన పొదుపు మరియు పెట్టుబడిగా ఉపయోగపడుతోంది. ఇతర ఏ ఉపాధి కన్నా వీటి వల్ల ఎక్కువ ఆదాయం లభిస్తోందని గుర్తించడం జరిగింది. చిన్న, పెద్ద పశువులను కలిపి పెంచడం వల్ల, పెంపకందారుల నగదు అవసరాలు తీరడంతో పాటు కాలానుగత వినియోగ లోటును అధిగమించడం, లేదా ఇతర పెద్ద ఖర్చులకు రైతులకు మంచి ఆదాయ వనరుగా ఉపయోగపడతాయి.

భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రారంభిస్తున్నప్పటికీ, వాటి వల్ల తగిన ఫలితాలు మాత్రం రావడం లేదు. పాల ఉత్పత్తి, మాంసం దిగుబడి విషయంలో చెప్పుకోదగిన అభివృద్ధి సాధించలేకపోతున్నాం.

అభివృద్ధి నెమ్మదిగా ఉండడానికి కారణాలు:

* పారా వెటర్నరీ సిబ్బంది నైపుణ్యాలు తగినంత లేకపోవడం వల్ల పశువుల సంఖ్య తగినంత వేగంగా పెరగడం లేదు.
* బంజరు భూములు తగ్గిపోవడం, ఆహార ధాన్యాల పంటలు, పంటకోత విషయంలో యాంత్రికీకరణ పెరగడం
* స్థానిక జాతుల సంరక్షణ కొరకు క్షేత్రస్థాయి పరిరక్షణా విధానాలు లేకపోవడం
* పశువుల పెంపకంలో చిన్న రైతుల ఆదాయం పెంచడం కోసం అందుబాటులో ఉన్న సేవల విస్తృతి
* చిన్న తరహా పశువుల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు అవసరమైన విధానాలు, కార్యక్రమాలు లేకపోవడం
* వ్యాధులను అరికట్టే వ్యాక్సిన్లు, ఆరోగ్య సమస్యల సందర్భంగా సమయానికి తగిన వైద్యం లభించకపోవడంలాంటి వాటి కారణంగా పశువుల మరణాల రేటు ఎక్కువగా ఉంటోంది. సాధారణ వ్యాధులను అరికట్టేందుకు సమన్వయంతో కూడిన చర్యలు లేవు.
* పశువైద్యం ఖర్చు ఎక్కువగా ఉండడం వల్ల, జబ్బు పడిన పశువుల విషయంలో నిర్లక్ష్యం వహించడం జరుగుతోంది.
* పశువులను దూరంగా ఉంచనట్లైతే బ్రూసెల్లోసిస్, టీబీ లాంటి అంటువ్యాధులు ఇతర పశువులతో పాటు మానవులకూ సంక్రమిస్తాయి. పశువుల పెంపకంలో రైతులకు మెళకువలు, సాంకేతిక సహకారం అందడం లేదు.
* రైతులకు, పరిశోధనా సంస్థలకు మధ్య తగిన సంబంధాలు లేకపోవడం వల్ల కాలం చెల్లిన సాంకేతిక పరిజ్ఞానాన్నే వినియోగించడం జరుగుతోంది.

ఆర్థిక సరళీకరణ వల్ల పశుగణ రంగంలో మార్కెట్ అవకాశాలు భారీగా పెరిగాయి. అయితే నాణ్యమైన సహాయక సేవలు లభించకపోవడం వల్ల మనం ఈ నూతన మార్కెట్ అవకాశాలను అందిపుచ్చుకోలేకపోతున్నాము. ప్రస్తుతం భారత ప్రభుత్వమే ఈ సేవలను అందిస్తోంది. అయితే ఈ సేవల నాణ్యత అంతంత మాత్రంగానే ఉంటోంది. అంతేకాకుండా అది వినియోగదారులకు అందుబాటులో ఉండడం లేదు. ప్రస్తుత వ్యవస్థలో పశుసంపద అభివృద్ధి చెందాలంటే వెటర్నరీ ఆసుపత్రులే ప్రధాన కేంద్రంగా ఉన్న నమూనా మన ముందుంది. అయితే ఈ వ్యవస్థను సమూలంగా మార్చాల్సి ఉంది. వాటిని గ్రామీణ పశుగణ ఉత్పత్తిదారుల చెంతకు చేర్చాల్సి ఉంది. పశుగణం అదనపు సేవలు, సాంకేతిక పరిజ్ఞానం, స్థానికంగా ఉపయోగపడే నూతన ఆవిష్కారాలు, ఉత్పాదక, ఉత్పాదనా మార్కెట్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం, రైతుల సంస్థలను బలోపేతం చేసి, వాటికి సహాయం

అందించడం ద్వారా మార్కెట్ అవకాశాలను సొమ్ము చేసుకోవచ్చు.




బోధనా పద్ధతుల ద్వారా చిన్న పశుగణ అదనపు సేవలను చిన్న పశువుల ఉత్పత్తిదారుల అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరముంది. మెరుగైన పెంపకం విధానాలు, సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్పత్తి పెరిగి ఎక్కువ ఆదాయం లభిస్తుంది. తద్వారా జీవన ప్రమాణాలు కూడా పెరిగి, పశుసంపద పరిశ్రమ ద్వారా గ్రామీణ ప్రాంతాల సామాజిక, విద్యాప్రమాణాలు కూడా మెరుగుపడతాయి. ఇందుకోసం గ్రామీణ ప్రాంతాలలో వెటర్నరీ ఆసుపత్రుల సంఖ్యను మరింత ఎక్కువగా పెంచాల్సిన అవసరముంది. అంతకన్నా ముఖ్యమైనది – గ్రామీణ ప్రాంతాల్లోనే ఉండేలా పారా వెటర్నరీలకు శిక్షణ ఇచ్చి, వారు నిరంతం అందుబాటులో ఉండి, పశువుల ఆరోగ్యం కాపాడేలా చూడాలి.

సరైన విద్య లేకపోవడం వల్ల గొర్రెల పెంపకం దారులు మెరుగైన గొర్రెల పెంపకం పద్ధతులను పాటించడం లేదు. ఎక్స్‌టెన్షన్ వర్కర్లు ఉన్నా వారి సేవలు రైతులకు అందడమే లేదు. గొర్రెల పెంపకం ప్రస్తుతం తీవ్ర నిర్లక్ష్యం చేయబడుతోంది. వలసలు, మేత మేసే పద్ధతులు దేశంలోని గొర్రెల పెంపకంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. గత కొన్ని దశాబ్దాలుగా ప్రభుత్వాలు, అటవీ సంరక్షణ విధానాలు, పశువులను బంజరు భూముల్లో మేయడానికి అనుమతించకపోవడం తదితర కారణాలు గొర్రెల రైతులపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. గ్రామాల్లో ఉమ్మడి బంజరు భూములు తగ్గిపోవడం కూడా ఒక ముఖ్యమైన సమస్యగా మారింది.

పశుగణం ఉత్పత్తికి తగిన రుణసదుపాయం లభించకపోవడం కూడా ఒక ప్రధాన సమస్య. ప్రభుత్వ రంగ సంస్థల నుంచి వీరికి అతి తక్కువ మద్దతు లభిస్తోంది. మరోవైపు ప్రైవేట్ బ్యాంకులు కూడా వీరికి రుణాలిచ్చేందుకు ఇష్టపడడం లేదు. ఇక సహకార పరపతి వ్యవస్థ చాలా బలహీనంగా ఉంది. వీటన్నిటి వల్ల గొర్రెల రైతులు రుణాల కోసం ఎక్కువ వడ్డీ రేట్లతో అప్పు ఇచ్చే వడ్డీ వ్యాపారుల మీద ఆధారపడాల్సి వస్తోంది. అందువల్ల రైతులకు సరైన సమయంలో రుణ సదుపాయం లభించేలా వ్యవస్థను సరిదిద్దాలి. వారికి అవసరమైన ఉత్పాదకాలు, సేవలు లభించేలా చూడాలి.

దేశంలోని పశువుల పెంపకం అనేక రకాలుగా విభజించబడి ఉంది. పశువుల పెంపకందారుల్లో అనేకమంది గ్రామీణ ప్రాంతాలకు చెందిన అణగారిన వర్గాలకు చెందిన వారున్నారు.

వ్యవసాయంలో లేదా మొత్తం ఆర్థిక వ్యవస్థలో పశుగణ రంగం వాటా ఎంతన్న దానిపై ఇప్పటి వరకు క్రమబద్ధమైన మదింపు జరగలేదు. అధికారిక గణాంకాలు డబ్బు రూపంలోకి మార్చడానికి వీలుపడని ఆహారేతర ఉత్పత్తులను పరిగణలోకి తీసుకోకపోవడం వల్ల, పశువుల ద్వారా వస్తున్న వాటాను చాలా తక్కువ అంచనా వేస్తున్నాయి.

అంత్రలాంటి స్వచ్ఛంద సంస్థలు, ఇతర స్థానిక సంస్థలు పశుగణం పెంపకాన్ని అనేక రకాలుగా ప్రోత్సహిస్తున్నాయి. అంత్ర పశువులకు ఆరోగ్య సేవలు అందిస్తుండగా, ఇతర స్థానిక సంస్థలు పశువుల పెంపకం దారులు, బ్యాంకులు, ప్రభుత్వ విభాగాల మధ్య సంబంధాలు ఏర్పరుస్తూ వారికి ఆర్థిక, సాంకేతిక సేవలు అందేందుకు దోహద పడుతున్నాయి.

చిన్న పశువుల ఉత్పత్తి, మార్కెటింగ్‌ను ప్రోత్సహించేందుకు చిన్న పశుగణ యజమానుల సంస్థలను, స్వయం సహాయక సంఘాలను, ఉత్పత్తిదారుల కంపెనీలు, సంస్థలను ప్రోత్సహించడం చాలా అవసరం. విదేశాలకు మరీ ప్రత్యేకించి గల్ఫ్, మధ్యప్రాచ్య దేశాలలో మాంసం ఎగుమతికి చాలా అవకాశాలున్నాయి. అందువల్ల గొర్రెల అభివృద్ధి కార్యక్రమం మాంసం ఉత్పత్తిపై దృష్టి కేంద్రీకరించాల్సి ఉంటుంది. అయితే మన దేశంలో పశుగణం విషయంలో ఒక క్రమబద్ధమైన మార్కెటింగ్ వ్యవస్థ లేకపోవడం విచారకరం. పేద రైతులు తమ పశువులను ఎక్కువగా బంజరు భూముల్లోనే మేపుకొనడం వల్ల, డెయిరీ సహకార సొసైటీల తరహాలో వారిని కూడా సహకార బృందాలుగా ఏర్పాటు చేసి తద్వారా వారు తమ ఉత్పత్తులకు మెరుగైన ధరలు పొందేందుకు సహాయపడాలి. మాంసం రంగం ఆధునికీకరణకు కూడా సహాయం అందించాలి.

పరిశుభ్రమైన మాంసం ఉత్పత్తి మరియు పర్యావరణ పరిరక్షణ కొరకు అన్ని జంతువధ శాలల రిజిస్ట్రేషన్ అవసరం. గ్రామీణ ప్రాంతాల్లోనే జంతువధశాలలను ఏర్పాటు చేసినట్లైతే, పశువులను వధించడం కోసం పట్టణ ప్రాంతాలకు తరలించే అవసరముండదు. దీనికితోడు, ఎగుమతులను ప్రోత్సహించడానికి ఆధునిక జంతువధశాలలు/మాంసం ప్రాసెసింగ్ విభాగాలు నెలకొల్పాలి.

పశువుల పెంపకందారులకు అనేక సదుపాయాలు, రుణసౌకర్యాలు, వెటర్నరీ సేవలు, పశువుల పెంపకంలో మెళకువలు అందించడం మీద ప్రభుత్వాలు దృష్టి కేంద్రీకరించాలి. దాంతోపాటూ పశుపోషణను ప్రోత్సహించేందుకు సహకార వ్యవస్థను బలోపేతం చేసి, పశువుల కోసం మెరుగైన విధానాలను రూపొందిస్తే అది దేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడగలదు. ✷

## విజయరేఖ వెల్ఫేర్ అసోసియేషన్

'విజయరేఖ వెల్ఫేర్ అసోసియేషన్' కమ్యూనిటీ ఆధారిత సంస్థ. దీనిని 2008 సం॥రంలో విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లో స్థాపించబడి సహకార సంఘంగా రిజిష్టరయింది. ఇది అట్టడుగు వర్గాలకు చెందిన స్వలింగ సంపర్కులు, హిజ్రా మరియు ట్రాన్స్‌జెండర్ల యొక్క జీవనోపాధులను మెరుగుపరుచుటకు, HIV/ ఎయిడ్స్‌పై అవగాహన కల్పించుట, వారికి సంరక్షణ మరియు మద్దతు కల్పించుట మరియు వారి మానవ హక్కులకు, గౌరవానికి భంగం కలగకుండా చూచుట మొ.వి. ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

**లక్ష్యాలు:** 1. వెనుకబడిన వర్గాల పురుషుల సాధికారత మరియు వారి జీవితాలను మెరుగుపరుచుటకు కృషిచేయుట, 2. HIV మరియు ట్యూబర్క్యులోసిస్ వంటి రోగాలను పరీక్షించుటకు కావలసిన వసతులు కల్పించుట మరియు రోగాల కోసం కౌన్సిలింగ్ వంటి సేవలను కల్పించుట, 3. ఎయిడ్స్‌పై ప్రచార కార్యకలాపాలు మరియు సురక్షిత లైంగిక పద్ధతులపై శిక్షణలు మరియు అవగాహన కల్పించుట, 4. HIV/ఎయిడ్స్ బారినపడి నిరాశ్రయులైన పిల్లలకు రెసిడెన్షియల్ మరియు ఇతర విద్యా సంస్థల ఏర్పాటు మరియు నిర్వహణ, 5. HIV/ఎయిడ్స్‌తో ఉన్నవారికి అనుగుణమైన వసతులతో పాటు వారికి రక్షణ మరియు మద్దతు కల్పించుట, అలాగే వారికి పునరావాసం ఏర్పాటు చేయుట, 6. జెండర్ అసమానత్వం, జెండర్ వివాదాలు, వెనుకబడిన వర్గం వారిపై జరిగిన వేధింపులు, వివక్షతలను అరికట్టుటకుగాను సదస్సులు మరియు ప్రజా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయుట, 7. ఈ సంఘంలో గల సభ్యులతోపాటు ఇతర వెనుకబడిన వర్గాల వారికి న్యాయసంబంధమైన సహాయాన్ని అందించుట.

**సంఘం కార్యవర్గం:** అధ్యక్షులు–పల్లంటి అశోక్, కార్యదర్శి–వర్రి వెంకట్‌రావు మరియు కోశాధికారి–సాయిక్‌ఖాన్. ఈ ముగ్గురు సంఘం యొక్క ఆర్థిక మరియు బ్యాంకు లావాదేవీలను నిర్వహిస్తారు. ఈ సంఘం HIV/ఎయిడ్స్ నిర్మూలనలో భాగంగా HIV/ఎయిడ్స్ 'అలయెన్స్ సంస్థ' సహకారంతో "పెహచాన్" అను ప్రాజెక్టును నిర్వహిస్తుంది. ఈ సంఘం ఇప్పటి వరకు 2,448 మంది కమ్యూనిటీ సభ్యులను నమోదు చేసింది. ఇది 'టార్గెట్ ఇంటర్‌వెన్షన్' పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (APSAC) మరియు నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (NACO) సహాయ సహకారాలతో అమలు చేస్తుంది. ఈ సంఘం విజయనగరం జిల్లాలో గల పార్వతీపురం, జియమ్మవలస, కురుపాం, కొమరాడ మరియు గుమ్మలక్ష్మీపురం మండలాలలో ఉన్న స్వలింగ సంపర్కులు, ట్రాన్స్‌జెండర్ మరియు హిజ్రా కమ్యూనిటీ కోసం ఒక వినూత్న కార్యక్రమం ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమం ద్వారా 500 మంది గిరిజనులు గర్తించబడ్డారు. ఇంతేగాకుండా ఈ గిరిజనులకోసం ప్రత్యేక CBOలు ఏర్పాటు చేయాలని ఈ సంఘం యొక్క ఆలోచన. ✷



## రిసోర్స్ ఎడ్యుకేషన్ సొసైటీ

'రిసోర్స్ ఎడ్యుకేషన్ సొసైటీ' 1993 సం॥రంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధికి విద్య ఒక ప్రాధమిక వనరు అనే ఆలోచన కలిగిన కొంత మంది వ్యక్తులతో స్థాపించబడింది. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, శ్రీకాకుళం జిల్లాలోని బుడతిలో ఉంది. ఇది ముందుగా రాత్రి బడులను ఏర్పాటు చేసి వాటి ద్వారా విద్య మరియు అవగాహనను బడుగువర్గాల వారి కోసం అందజేయడం ద్వారా అభివృద్ధి రంగంలోకి ప్రవేశించింది. ఇది శ్రీకాకుళం మరియు విజయనగరం జిల్లాల్లో వెనుకబడిన ప్రాంతాల్లో గల గిరిజనులు, దళితులు మరియు మహిళల కోసం పనిచేస్తుంది.

సంపూర్ణ సమాజ అభివృద్ధి మరియు పేదరిక నిర్మూలనకు వివిధ సామాజిక సమస్యలపై పోరాడటం మరియు స్థానిక అభివృద్ధి సంస్థలు మరియు స్వయంశక్తి సంఘాలను పటిష్టపరుచుట ద్వారా సంఘాలు అనేవి ఒక సూక్ష్మస్థాయి సంస్థగా ఏర్పాటై వారిలో వారికి సంఘీభావంతో 'సమైక్యంగా నిలుద్దాం' అనే నినాదంతో పనిచేయాలని అనేది ఈ సంస్థ ఉద్దేశ్యం.

ఈ సంస్థ గతంలో కేర్‌ఇండియా, కపార్ట్, USAID, RGVN, BMGF / HLFPPT, Path వంటి డోనర్ ఏజెన్సీలతో పనిచేసింది. ఇవేకాకుండా భారత ప్రభుత్వం చేపట్టిన పథకాలు, KSY, SGSY, మరియు మహిళా మరియు శిశు సంక్షేమ అభివృద్ధిపై పథకాల కోసం పనిచేసింది. ఈ పథకాలు అమలులో ప్రభుత్వంతో కలిసి పనిచేయడం జరిగింది.

ఇది ప్రస్తుతం APSACS / NACO సహకారంతో HIVపై అవగాహన తీసుకువచ్చే 'టార్గెట్ ఇంటర్‌వెన్షన్' పథకం అమలు చేస్తుంది. ఇది UID ఆధార్ కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం మరియు విజయనగరం జిల్లాల్లో ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేస్తుంది.

ఇది చిల్డ్రన్స్ కేర్ ఇంటర్‌నేషనల్, కెనడా వారి సహకారంతో 2009 సం॥రం నుండి పిల్లలకోసం ఛైల్డ్ లేబర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం చేస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం మరియు విజయనగరం జిల్లాల్లో 17 గ్రామాల నుండి సుమారు 60 మంది బాలకార్మికులను గుర్తించింది. వీరిలో ఎక్కువమంది పిల్లలు మత్స్యకారుల కుటుంబానికి చెందినవారు. ఈ పిల్లలలో 45 మంది పిల్లలు చదువులు కొనసాగిస్తుండగా మిగతావారు కొంతమంది పదవతరగతి వరకు చదివి వివిధ రంగాలలో శిక్షణలు తీసుకొని నైపుణ్యంగల కార్మికులుగా స్థిరపడ్డారు.

ఇది విజయనగరం జిల్లాల్లో భోగాపురం మరియు పూసపాటిరేగ మండలాలలో వడ్డీలేకుండా చిన్న మొత్తాలలో అప్పును, చేపల ప్రాసెసింగ్ మరియు చిన్న వ్యాపారాలకు ఇస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటికి 17 మంది సభ్యులు 1,70,000/- వరకు రుణం తీసుకొని లబ్ధిపొందారు. ✷

**శిక్షణా సంస్థలు**

1. **డైరెక్టరేట్ ఆఫ్ ట్రైనింగ్ ఎంప్లాయిమెంట్ - గవర్నమెంట్ ఆఫ్ ఉత్తరాఖండ్**
http://rojgar.uk.gov.in/
2. **గవర్నమెంట్ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, టాండి**
http://rojgar.uk.gov.in/
3. **ఉత్తరాఖండ్ స్కిల్ డెవలప్‌మెంట్ సొసైటీ**
http://www.uksdm.org/
4. **ఉత్తరాఖండ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్**
http://www.uird.in/

# భామిని గ్రామైక్య పరస్పర సంఘం

**భా**మిని గ్రామైక్య పరస్పర సంఘం (VO), భామిని గ్రామం మరియు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినది. ఈ VOని 2013 సంగరంలో ఏర్పాటై సొసైటీ చట్టం క్రింద నమోదయింది. ఈ VO పరిధిలో 38 మహిళా స్వయం సహాయక సంఘాలు (SHGలు) ఉన్నాయి. అందులో 12 సంఘాలు గిరిజనులకు చెందినవి. ఇందులో 456 సభ్యులను కలిగి ఉంది.

VO ఆఫీస్‌బేరర్లు: అధ్యక్షులు – బి. హైమావతి, కార్యదర్శి – ఎస్. విజయమ్మ, మరియు కోశాధికారి – కె. సరోజిని. ఇందులో అన్ని SHGల అధ్యక్షులు ఈ VOలో నిర్వాహణ కమిటీగా ఉంటారు. ఇది సమావేశ మినిట్స్ వ్రాయుటకు, మొబైల్ బుక్‌కీపింగ్‌కు మరియు సంఘం యొక్క లావాదేవీలను చూచుటకు గ్రామసంఘం సహాయకురాలు(VOA)ను నియమించుకుంది. ఆమెకు రూ.700/–లు వేతనం చెల్లిస్తుంది.

VO ప్రతినెల 5వ తేదీన గ్రామంలోని కమ్యూనిటీ హాల్‌లో సమావేశాలను నిర్వహిస్తుంది. ఇట్టి సమావేశాలకు VOAతో కమ్యూనిటీ కో–ఆర్డినేటర్ (CC), అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ (APM), అంగన్‌వాడీ టీచర్ మరియు గ్రామ ANM హాజరవుతారు. ఈ VO నుండి ప్రతినెల 9 మరియు 24వ తేదీలలో మండల సమాఖ్య సమావేశానికి కార్యవర్గ సభ్యులు హాజరవుతారు.

ఇది ముగ్గురు సభ్యులతో కలిపి బ్యాంకు ఖాతాను తెరిచి, ఏ ఇద్దరైనా దానిని నిర్వహించవచ్చు. ఇది SHGల సభ్యుల నుండి సభ్యత్వ రుసుము క్రింద రూ.10/– మరియు వాటాధనం క్రింద రూ.10/– వసూలు చేసింది. ఈ VO ప్రస్తుతం రూ.6,000/– మూలధనం కలిగి ఉంది. అలాగే ఇందిరా క్రాంతి పథం నుండి రూ.5,00,000/– సామాజిక పెట్టుబడి నిధి (CIF) క్రింద లబ్ధి పొందింది. ఈ CIFని సభ్యులు ఆదాయ అభివృద్ధి మార్గాలు అనగా భామిని కౌలుకు తీసుకోని అభివృద్ధి చేయడం, చిన్న వ్యాపారాలు, పుట్ట గొడుగుల పెంపకం మరియు గొర్రెల పెంపకం వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు.

ఈ VO 4 రకాల కమిటీలను నిర్వహిస్తుంది. అవి: 1. ఇన్సూరెన్స్ కమిటీ – ఇది అభయహస్తం ఇన్సూరెన్స్ కోసం పనిచేస్తుంది. 2. CIF కమిటీ – ఇది CIF వసూళ్ళ కోసం పనిచేస్తుంది. 3. నిరుపేదల కమిటీ – ఇది పేదలను గుర్తించి ప్రభుత్వ పథకాలలో లబ్ధిదారుల ఎంపికకు మరియు సంఘాలు ఏర్పాటుకై పనిచేస్తుంది. 4. జెండర్ కమిటీ – ఇది VOలో గల జెండర్ సంబంధించిన వివాదాలు మరియు పరిష్కారానికి పనిచేస్తుంది. ✷



## అభయహస్తం

'**అ**భయహస్తం పథకం' భామిని గ్రామం మరియు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లో 2009 నుండి విజయవంతంగా కొనసాగుతుంది.

ఈ పథకం మహిళా స్వయం సహాయక సంఘాలు (SHGల) సభ్యులకు పింఛను మరియు బీమాను కల్పిస్తుంది. వారు వృద్ధాప్యంకు చేరుకున్నప్పుడు తమ పిల్లలపై ఆధారపడకుండా, వారికి సామాజిక భద్రత కల్పించేలా ఏర్పాటు చేయబడింది.

ఇది 18–59 సం.రాల వయస్సు కలిగి SHG సభ్యులై ఉండి మరియు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలు తెలుపు రేషన్ కార్డుదారులకు అర్హులుగా ఎంపిక చేయటం జరుగుతుంది. వీరు ప్రతినెల రూ.1/– చొప్పున లేదా సం.రానికి రూ.365/– చెల్లిస్తే మిగతా డబ్బులను ప్రభుత్వం చెల్లిస్తారు. ఇట్టి డబ్బులకు ప్రభుత్వం వారు సంవత్సరానికి జమయ్యే విధంగా చూడటం వల్ల 60 సంవత్సరాలకు/వృద్ధాప్యంనకు చేరుకున్న మహిళా సభ్యులకు ప్రతినెల పింఛను రూ.500ల నుండి 2200ల వరకు పొందుతారు. ఈ పథకం ద్వారా SHG సభ్యులకు సామాజిక భద్రత కల్పించటం. ఈ పథకానికి ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారునితో సంబంధం కలిగి ఉండేలా రూపొందించ బడింది. సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే సదరు సభ్యురాలి కుటుంబ సభ్యులకు రూ.75వేలు, సహజ మరణానికి రూ.30వేలు చెల్లిస్తారు. అంత్యక్రియల ఖర్చుకుగాను రూ.5000 కుటుంబ సభ్యులకు ఇస్తారు. ఇట్టి పథకానికి భామిని గ్రామంలో 38 SHGల నుండి 48 మంది సభ్యులు దరఖాస్తు చేయగా, 27 మంది లబ్ధిపొందారు. అదే విధంగా సంఘ సభ్యులకు చెందిన నలుగురు పిల్లలు తమ ఉన్నత చదువులకు ఉపకారవేతనం పొందుతున్నారు. ✷



## భామిని అంగన్‌వాడీ కేంద్రం – 1

**శ్రీ**కాకుళం జిల్లా, భామిని మండలంలోని, భామిని గ్రామ పంచాయతీలో 2 అంగన్‌వాడీ కేంద్రాలు మరియు 8 చిన్న అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. భామిని అంగన్‌వాడీ–1 ఉ॥9 గం.ల నుండి సా॥4 గం.ల వరకు పనిచేస్తుంది. ఈ కేంద్రంలో 36 మంది (మగ–16, ఆడ–20) పిల్లలు ఉన్నారు. వీరితోపాటు 3 మంది గర్భిణీలు మరియు 9 మంది బాలింతలు సేవలను పొందుతున్నారు. ఈ అంగన్‌వాడీ కేంద్రానికి టీచర్, ఆయాలు పనిచేస్తారు.

ఈ కేంద్రంలో పిల్లలకు ప్రతిరోజు మధ్యాహ్న భోజనంలో అన్నం పప్పు, ఆకు కూరలు మరియు సాయంత్రం శనగలు పెడతారు. వారంలో 4 రోజులు గ్రుడ్లు పెడతారు. అలాగే బాలింతలు మరియు గర్భిణీలకు ప్రతిరోజు ఉదయం గ్రుడ్డు, పాలు మరియు మధ్యాహ్నం పప్పు, కూరగాయలతో కూడిన అన్నం పెడతారు. 3 సం॥రాల లోపు పిల్లలకు 3 కిలోల బియ్యం, గ్రా॥450 నూనె మరియు గ్రా॥500ల పప్పు వారి ఇండ్లకు అందిస్తారు.

ఈ అంగన్‌వాడీ కేంద్రం సిబ్బంది పిల్లల జనన–మరణాలను నమోదు చేయడం మరియు బరువులను కూడా నమోదు చేస్తారు. ప్రతినెల ఇంటింటా సర్వే చేస్తారు. ప్రతినెల చివరి శనివారం గ్రామంలో ANM ద్వారా గర్భిణీలకు వైద్యపరీక్షలు నిర్వహించి వారికి ఐరన్ మాత్రలు సరఫరా చేస్తారు. వీరికి ఈ కేంద్రం శుభ్రత–పరిశుభ్రత, పోషకాహారం మీద అవగాహన కార్యక్రమం చేపడుతుంది. ఈ కేంద్రంలో పిల్లలకు టీచర్ పాఠశాల పూర్వవిద్యలో భాగంగా ఆటపాటల ద్వారా విద్యను చెప్పటం, బొమ్మలతో ఆడించటం, పాటలు పాడించడం వంటివి చేస్తారు. ఆయా పిల్లలకు శుభ్రత–పరిశుభ్రత మీద అవగాహన కల్పిస్తారు. ✷

## నూతన జీవనోపాధులు

# బ్రెడ్ ఆమ్లెట్



**భా**రతదేశంలో బ్రెడ్ ఆమ్లెట్ అమ్మక వ్యాపారం గ్రామ, పట్టణ మరియు నగరాలలో నూతన జీవనోపాధిగా సంతరించుకోంది. సాధారణంగా ఈ వ్యాపారం తోపుడు బండ్ల మీద నిర్వహిస్తూ, నిత్యం రద్దీగా ఉండే ప్రదేశాలలో, ఫుట్‌పాత్‌లందు వ్యాపారంను కొనసాగిస్తూ జీవనోపాధిని పొందుతున్నారు. ముఖ్యంగా అసంఘటిత రంగంలో ఈ నూతన జీవనోపాధి ద్వారా వేలాది మందికి ఉపాధిని కల్పిస్తుంది. ఈ బ్రెడ్ ఆమ్లెట్ తయారీలో వివిధ రకాల పదార్థములైన అనగా గుడ్లు, బ్రెడ్ ముక్కలు, ఉప్పు, మిరియాలు, ఉల్లిగడ్డ, కూరగాయలు, ఇతర పదార్ధములును వినియోగదారుల సూచనల మేరకు ఉపయోగించాల్సి ఉంటుంది.

సాధారణంగా బ్రెడ్ ఆమ్లెట్ తయారీలో గుడ్లను పగులగొట్టి దానికి తగినంత ఉప్పును, కారంను, ఉల్లిగడ్డలను జతచేసి వేడిగా ఉన్న పెనంపై వేసి 2 నిమిషాల అనంతరం బ్రెడ్ ముక్కలను వేసి తగినంత కొత్తిమీర, ఉల్లిగడ్డ వేయడంతో 5 నిమిషాలలో బ్రెడ్ ఆమ్లెట్ వినియోగదారులకు సిద్ధంగా ఉంటుంది. దీనిని తినటం ద్వారా కొలెస్ట్రాల్ మరియు 'ఎ' విటమిన్ లభిస్తుంది.

ఈ బ్రెడ్ ఆమ్లెట్ వినియోగదారులకు మంచి రుచితో కూడి, తొందరగా ఆకలిని తీర్చి, అధికశక్తిని పొందేలా చేస్తుంది. పెద్ద హోటల్, రెస్టారెంట్‌లతో పోలిస్తే ఈ బ్రెడ్ ఆమ్లెట్‌ను తోపుడు బండి వ్యాపారులు తక్కువ ధరతో అందించడంతో పేద మరియు మధ్య తరగతి ప్రజలను ఎక్కువగా ఆకర్షిస్తుంది. దీనిని తినడం వలన శుచి, రుచి, ఆరోగ్యంతో కూడి ఉండటంతో స్కూల్ పిల్లలు, కాలేజీ విద్యార్థులు, ఉద్యోగస్థులు, ప్రయాణీకులను ఆకర్షిస్తుంది.

ఈ వ్యాపారంను ప్రారంభించాలనుకునేవారికి పెద్ద మొత్తంలో డబ్బు అవసరం లేదు. ఈ వ్యాపారానికి కొద్ది మొత్తంలో పెట్టుబడి, తక్కువ మానవ వనరులు, తక్కువ శ్రమతో కూడి అధిక ఆదాయాన్ని పొందవచ్చు. దీనిని చేయడానికి నైపుణ్యంతో కూడిన మంచి వంటవాడిని తీసుకోవలసిన అవసరం లేదు. దీనికి కావల్సిందల్లా కొంచెం ప్రాక్టీస్‌తో మంచి రుచితో కూడిన బ్రెడ్ ఆమ్లెట్‌ను తయారు చేయవచ్చు. ఈ బ్రెడ్ ఆమ్లెట్ వ్యాపార కేంద్రాలు ప్రధానంగా మార్కెట్లు, స్కూల్స్, కాలేజీలు, యూనివర్సిటీలు, బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్స్, సినిమా హాల్స్‌కు సమీపంలో కేంద్రీకృతమై ఉంటాయి.

ఈ వ్యాపారం నిర్వహణకు గాను పౌల్ట్రీ నుండి గానీ హోల్‌సేల్ గుడ్ల అమ్మకం కేంద్రం నుండి గుడ్లను, కిరాణ షాపుల నుండి బ్రెడ్ ప్యాకెట్లను, తోపుడి బండిని, పెద్ద పెనం, స్పూన్లు, స్టౌవ్, సరిపడ పాత్రలు, త్రాగునీరు, బకెట్లు, కుర్చీలు, చాకు, పేపర్‌ప్లేట్లు, కప్పులు మొ.వి. అవసరం ఉంటుంది. ఇది పరోక్షంగా పాత పేపర్లు అమ్మే వ్యాపారులకు, హోల్‌సేల్ గుడ్లను అమ్మే వ్యాపారులకు, కిరాణ దుకాణందారులకు, పెనం తయారీదారులకు, కూరగాయలు అమ్మేవారికి మొ.వి.వ్యాపారులకు ఉపాధిని కల్పిస్తుంది.

ఒక ప్లేట్ బ్రెడ్ ఆమ్లెట్ ధర రూ.20లు, సాదా ఆమ్లెట్ ధర రూ.10లు ఉంటుంది. ఆ తయారీదారులు రోజుకు 50-100 ప్లేట్ల వరకు అమ్ముతూ రోజుకు రూ.300ల నుండి 400ల వరకు సంపాదించవచ్చు. సాధారణంగా ఈ వ్యాపారం ఉ.గం॥11ల నుండి రాత్రి.గం॥10ల వరకు నిర్వహిస్తారు. ఇట్టి వ్యాపారం కొంతమందికి సమస్యలను సృష్టిస్తుంది. ముఖ్యంగా వాహన దారులకు ట్రాఫిక్ సమస్య కల్పించటం, అందువల్ల స్థానిక పోలీస్‌ల నుండి ఒత్తిడి రావటం, స్థానిక పంచాయతీ, మున్సిపాలిటీల నుండి వ్యాపారానికి సంబంధించి అనుమతి తీసుకోకపోవడం, వేసవిలో గుడ్ల ధరలు ఎక్కువగా ఉండటం, తక్కువగా దొరకడం వంటి సమస్యలు కలవు. ✷

## వ్యాపారం

**వ్యక్తిగత**

**సమిష్టి**



కిరాణ షాపు



SHG సభ్యుల ద్వారా ప్లాస్టిక్ బుట్టల తయారీ

**జీవన తంత్రం**

# కష్టార్జితం కానిది...



ఒక పాల వ్యాపారస్థుడు ఆరోగ్య శాఖ వారి అజాగ్రత్త వల్ల పాలలో నీటిని అధికంగా కలిపి డబ్బు బాగా సంపాదించాడు.

అక్కడితో అతనికి ఆశ తీరలేదు. ఇంకా గేదెలను కొని వాటి వాటి పాల మీద ఇంకా అధిక లాభాలను తియ్యాలని ఊహించి, పన్నెండు వందల రూపాయలు సంచిలో వేసుకొని పశువుల సంతకు బయలుదేరాడు.

ఆనాడు ఎండ చాలా తీవ్రంగా ఉండటం వల్ల అతను చాలా అలసిపోయి ఒక చెరువు గట్టున ఉన్న చెట్టు కింద నిద్రపోయాడు. నిద్రపోయేముందు రూపాయల సంచిని తలక్రింద పెట్టుకుని పడుకున్నాడు.

అంతలో ఎక్కడనుంచో ఒక కొండముచ్చు అక్కడకు వచ్చి అతని తలక్రింద ఉన్న సంచిలో ఏదో తిను బండారము ఉందనుకుని, దాన్ని లాక్కుని ఒక్క దూకున చెట్టు మీదకెక్కి చిటారు కొమ్మమీద కూర్చున్నది.

దానితో ఆయనకి నిద్రాభంగం కలిగి, సంచిని కొండముచ్చు పట్టుకొనడం చూచి లబోదిబోమని గోలపెట్టసాగాడు. కానీ, ఆ లోపులో అది సంచిని విప్పి లోపలనున్న రూపాయలను ఒక్కొక్క దానినీ గట్టుమీద పడవేయడం మొదలు పెట్టింది.

పాలవాడికి, పాలలో నీరు జోరుగా కలపడం తప్ప చెట్టెక్కడం నీటిలో ఈదడం రాదు. కనుక పెయ్యమ్మలాగా నోరు తెరుచుకొని దాన్ని చూస్తూ నిలబడిపోయాడు.

కొంతసేపటికి కొండముచ్చు తన పని పూర్తి చేసుకుని ఇంకొక చెట్టుమీదకి ఎగిరి దూకింది.

పాలవాడు గట్టుమీదనున్న రూపాయలను ప్రోగుచేసుకొని లెక్క పెట్టుకోనగా అవి నాలుగు వందలు మాత్రమే ఉన్నాయి.

అప్పుడు, ఒక లీటరు చిక్కని పాలల్లో రెండు లీటర్ల నీళ్లను కలిపి అమ్మిన కారణంగా కూడగట్టిన పన్నెండు వందల రూపాయల్లో ఎనిమిది వందల రూపాయలు నీటి పాలైపోయినా, పాల సొమ్ము మాత్రమే తనకు దక్కిందని నీటి డబ్బు నీటికే దక్కినదని అనుకుని ఉసూరుమంటూ తిరుగు ముఖం పట్టాడు. ✸

**వ్యాపారం**

**సామాజిక**



**REC ద్వారా పేరెంట్స్-టీచర్ల సమావేశం**




**ఫిబ్రవరి 20,**
**ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం**

## పుస్తకాలు

**క్లాసిక్ పుస్తకం**

### ది మేకింగ్ ఆఫ్ మోడర్న్ ఇండియా

**రచయిత:** బిపిన్ చంద్ర



'ది మేకింగ్ ఆఫ్ మోడర్న్ ఇండియా: ఫ్రమ్ మార్క్స్ టు ఇండియా' అను పుస్తకం బిపిన్ చంద్ర వ్రాసారు. ఈయన ఆధునిక భారతదేశ చరిత్ర రూపకల్పనలో అద్వితీయమైన సహకారాన్ని అందించి, ఆధునిక చరిత్రను రూపొందించుటలో ప్రపంచంలోనే ప్రఖ్యాతమైన మరియు అందుబాటు శైలిలో వ్రాసిన రచయితగా గుర్తింపు పొందారు.

ఆధునిక భారతదేశ చరిత్ర యొక్క వివిధ వ్యాసాల సంపుటియే ఈ పుస్తకం. స్వాతంత్ర్యానికి కొన్ని ఏళ్ళ ముందు నుండి వచ్చిన వివిధ రచయితల ఆధునిక భారతదేశ చరిత్రపై వ్రాసిన వివిధ వ్యూహాలను ఇందులో పొందుపరిచారు. ఇది దీర్ఘకాల దృక్పథమైన జాతీయవాదం మరియు భారత జాతీయోద్యం గురించి, దానిలో ప్రత్యేకమైన గాంధేయ వాదం మరియు భారతీయ పెట్టుబడిదారీ స్వభావం, వాటితో సామ్రాజ్య వాదానికి గల సంబంధాలను ఈ పుస్తకం వివరిస్తుంది. ఇది సామ్రాజ్య వాద విధానం, లక్షణాలను గుర్తించడంతోపాటు స్వాతంత్ర్యం వరకు గల ఆర్థిక రూపాంతరణ సాధన మార్గాలను వెలికితీసింది. ఈ పుస్తకంలో ఇండియన్ లెఫ్ట్‌పై విమర్శనాత్మక సమీక్షతోపాటు, లౌకికవాదం అనే ఆలోచనపై అవగాహన మరియు భారతదేశంలో గల మతోన్మాదం యొక్క ఆవశ్యకతను గురించి చాలా బాగా వివరించారు.

ఇందులో భారత జాతీయోద్యం గురించి మరియు సామ్రాజ్యవాద వ్యతిరేక అభిరుచులను అన్ని తరగతులవారు కట్టుబడిన ఉండుట మరియు గాంధీజీ అహింసా విధానం గురించి వివరించింది.

ఇది గాంధీ యొక్క గొప్ప లౌకిక ఆదర్శాలు మరియు పద్ధతులు, మతంపై గల ప్రత్యేక అభిమానం మరియు ధోరణి మత సందేహములకు దారితీయుటపై ఆయన ఖండనను వివరిస్తుంది.

అలాగే నెహ్రూ, స్టాలిన్ మార్క్సిజం సంకెళ్ళు మొదటి సారిగా విచ్ఛిన్నం చేసిన వ్యక్తిగా మరియు ప్రజాస్వామ్యం లేనిదే సామ్యవాదం లేదు. సామ్యవాదం లేనిదే ప్రజాస్వామ్యం సాధ్యపడదు అనే విషయాన్ని తెలియజేసిన విషయం వివరించింది. ఇది భారతదేశం వలసవాదం నుండి స్వాతంత్ర్య ఆర్థిక దేశంగా ఎటువంటి సహాయం లేకుండా సామ్యవాద దేశనమూనా ఎలా పరివర్తనం చెందిందని వివరించింది.

ఇది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మరియు భారతదేశ చరిత్రను గురించి తెలుసుకోవాలనే వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ✷

**లేటెస్ట్ పుస్తకం**

### ది కంప్లీట్ గైడ్ టు లైవ్‌స్టాక్ ఫార్మింగ్

**రచయితలు:** టెర్రీ పాజానెన్




'ది కంప్లీట్ గైడ్ టు లైవ్‌స్టాక్ ఫార్మింగ్' అను పుస్తకం వ్యవసాయ నిర్వహణలో అనుభవం కలిగిన నిష్ణాతుల నుండి సేకరించిన వివిధ ప్రశ్నార్థక సంభాషణల ఫలితమే ఈ పుస్తకం. ఈ పుస్తకంలో ఒక కొత్త క్షేత్రాన్ని ప్రారంభించడానికి ఎలాంటి పద్ధతులు అవసరమౌతాయి. దీనిలో భాగంగా ఎలాంటి పశువులను పెంచాలి. వాటికి గుడారాలు మరియు నివాసాలు ఎలా నిర్మించాలి. పశువులు ఆరోగ్యమైనవిగా సేంద్రీయ వ్యవసాయానికి ఎటువంటి పశుగ్రాసం మరియు ఎరువులు అవసరం అనేది వివరిస్తుంది.

ఇది జన్యుశాస్త్ర విషయాలు మరియు సంతానోత్పత్తి నుండి దానా వరకు వాటి ఆరోగ్యం మరియు పునరుత్పత్తి సంరక్షణ వంటి పశువుల పెంపకంకు కావలసిన ప్రాథమిక అంశాలను వివరిస్తుంది. పశువులలో గల అన్ని రకాల జాతులు మరియు వాటి అవసరాలు. దానాకు సంబంధించిన అంశాలు అనగా వివిధ రకాల గడ్డిలు మరియు కాయసంబంధ పదార్థాలు మొ.వి. వాటి గురించి వివరిస్తుంది. సమర్థవంతమైన రైతులు ఎవరైనా సేంద్రీయ పద్ధతిలో పశుపోషణ చేయొచ్చని ఈ పుస్తకం వివరిస్తుంది. ✷

**లేటెస్ట్ పుస్తకం**

### ఎక్స్‌టెన్షన్ టెక్నిక్స్ ఫర్ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్

**రచయిత:** సంజీవ్ కుమార్ సింగ్, ఎస్.డి. సింగ్



ఈ పుస్తకం పశుసంపదను విస్తరించడానికి, వ్యవసాయ దారులకు మరియు పశువుల యజమానులకు కావలసిన వినూత్నమైన సలహాలను అందిస్తుంది. ఆయా సంపదల విస్తరణలో సహాయపడే నిపుణులకు సమస్యల పరిష్కారానికి గాను కొన్ని పద్ధతులను సూచిస్తుంది. ఈ రంగంలో పనిచేసే శ్రామికులు పశువుల పెంపకంలో గల తాజా పరిమాణాలను తెలుసుకోవడమే కాకుండా వారి నైపుణ్యాలను పెంచుకోవడానికి కావలసిన సలహాలను సూచిస్తుంది.

ఈ పుస్తకం పశువైద్యం, పాడీపరిశ్రమ, చేపల పెంపకం, వ్యవసాయం మరియు ఇతర సంబంధిత రంగాల గురించి వివరిస్తుంది. మరియు ముఖ్య అంశాలైన నిర్వహణ మరియు పరిపాలనతోపాటు, పశువుల మార్కెటింగ్, దత్తత మరియు వ్యాపనం, ప్రక్రియ, కార్యక్రమం ప్రణాళికలు, బోధనా పద్ధతులు పాడిగింపు, దృష్య చికిత్స, పశువుల అభివృద్ధి, జాతీయాదాయంలో పశువుల సహకారం మొ.వి. వాటికి ఒక ప్రాథమిక సమాచారం అందజేసేదిగా ఉపయోగపడుతుంది. ✷

**ఈ-వనరులు**

| | | |
|---|---|---|
| విలువ గొలుసు | – | https://cgspace.cgiar.org/bitstream/handle/10568/16769/goatVCD_uttarakhand.pdf?sequence=1 |
| ఉపరంగం | – | http://www.kpmpc.lt/Skelbimai/SEK_EN/EN-Stat.%20sekt.%2008.07.30.pdf |
| ఈ-పుస్తకం | – | http://www.un.org/en/development/desa/policy/publications/seminars/india_rural_employment.pdf |
| వీడియో | – | https://www.youtube.com/watch?v=67k4a95YyCs |

**అనుబంధాలు**

| | | |
|---|---|---|
| బృహత్ ప్రయత్నం | : | http://aksharakriti.org/magazines/doc_download/518-jeevanopadhulunlm-feb-2016 |
| క్షేత్రం | : | http://aksharakriti.org/magazines/doc_download/517-jeevanopadhulukshetramwestern-ghats-feb-2016 |
| లైవ్లీహుడ్స్ మేనేజ్‌మెంట్ నోట్స్ | : | http://www.aksharakriti.org/magazines/doc_download/515-supplement-livelihoods-management-notesinstitutions-of-the-poor- |

**ఈ-కోర్సు**

ఈ-లైవ్లీహుడ్స్ లెర్నింగ్ కోర్స్ : క్యాప్సుల్ నెం: 208 – 236

http://www.aksharakriti.org/magazines/doc_download/512-e-coursefebruary-16

## 'యోగ'క్షేమం

*భీష్మ ఏకాదశి శుభాకాంక్షలు! మాఘం శుభాకాంక్షలు!*

*వాలంటైన్స్ డే శుభాకాంక్షలు! లీప్ దినోత్సవ శుభాకాంక్షలు!*

నేను మన నుంచి విముక్తిని కోరుతున్నాను. నేను మన నుంచి స్వేచ్ఛను కోరుతున్నాను. బానిసత్వం నుంచి, కట్టుబాట్ల నుంచి, 'నిర్మాణాల' నుంచి నేను స్వేచ్ఛను కోరుకుంటున్నా. నేను నిజంలో, ప్రేమలో, ప్రకృతిలో మమేకం కావాలని కోరుతున్నా. మనం జీవితాన్ని అనుభవిద్దాం. మనలోని జీవిత స్ఫూర్తిని ఆస్వాదిద్దాం. జీవితంలోని స్ఫూర్తిని అనుభవిద్దాం. మనం జీవితాన్ని గడిపితే, జీవితం మనకు మార్గం చూపుతుంది.

మనోహరన్‌ను స్మరించుకుంటున్నాం.

గురుకులాన్ని, ప్రాత:కాల ప్రార్థనలను గుర్తు చేసుకుంటున్నాం. మనం చేసుకున్న ప్రతిజ్ఞలు – నిజం; అహింస; దొంగతనానికి దూరం; బ్రహ్మచర్యం; మాటలను అదుపులో పెట్టుకోవడం; ఆధిపత్యధోరణికి దూరం; భౌతిక శ్రమ; స్వదేశీ; నిర్భయత్వం; అంటరానితనం నిర్మూలన; మతపరమైన సమానత్వం; స్థానిక భాషలు. వీటిని గాంధీజీ యొక్క ఆశ్రమ జీవిత ప్రమాణాల నుంచి స్వీకరించడం జరిగింది. 'ద మైండ్ ఆఫ్ మహాత్మా గాంధీ' ఆయన ఆలోచనల్లో శ్రేష్ఠమైన వాటిని ఏర్చికూర్చిన సంకలనం.

ఈ పుస్తకం నన్ను 'ప్రేమ' వైపుకు తీసుకెళ్లింది:

*ప్రేమ యొక్క శక్తి ఆత్మ లేదా నిజం అంత శక్తివంతమైనది. సహజమైనట్టి ఆత్మశక్తి గురించి చరిత్రలో ఎక్కడా పేర్కొనలేదు. జంతువులు కలిసి మెలిసి జీవించేలా చేసే శక్తి ఆ ప్రేమదే. ఆ శక్తిని మనం తండ్రీకొడుకుల మధ్య, అన్నాచెల్లెళ్ల మధ్య, స్నేహితుల మధ్య గమనిస్తాం ఆ శక్తిని అన్ని ప్రాణుల మధ్య ఉపయోగించడం మనం నేర్చుకోవాలి. ఎక్కడైతే ప్రేమ ఉందో,అక్కడ జీవితముంది. ఉపాధ్యాయులందరూ కొద్దో, గొప్పో భావోద్వేగంతో చెప్పింది దీన్నే. ప్రేమ ఎన్నడూ నాది అని ప్రకటించుకోదు. దానికి ఇవ్వడం మాత్రమే తెలుసు.*

*మన చుట్టూ ఉన్న భిన్నత్వంలో ఒక నిజమైన, దృఢమైన ఏకత్వం ఉంది. రూపాలు అనేకమైనా, వాటిని వెల్లడి చేసే ఆత్మ ఒక్కటే. ఈ బయటి భిన్నత్వంలో ఒక అంతర్గత ప్రాథమిక ఏకత్వం ఉన్నపుడు ఎక్కువ, తక్కువ అనే భేదాభిప్రాయాలకు స్థానమెక్కడ? మన ప్రేమ వలయాన్ని ఈ విశ్వంతో ఐక్యం అయ్యేంత వరకు విస్తరించుకోవాలి.*

*క్షమ అనేది ఆత్మ యొక్క గుణం. అందువల్ల అది ఒక మంచి గుణం. కోప్పడకుండా ఉండడం ద్వారా 'కోపాన్ని జయించండి' అంటాడు బుద్ధుడు. క్షమ అనేది బలవంతుల లక్షణం. మనల్ని ద్వేషించే వారికి సమర్పించడానికి మన వద్ద ప్రేమ మినహా మరేమీ లేదు. జీవితంలో ప్రతీక్షణం ప్రేమ మనకు మార్గం చూపేందుకు మనం ప్రయత్నిస్తున్నాం.*

మనం ప్రేమికులం అయ్యేంత వరకు అభివృద్ధి మరియు/లేదా పరిణామంలో నాయకత్వ స్థానంలో ఉండడం సాధ్యం కాదు. ఒక కృష్ణుడిగా! జీవితానికి నిబద్ధులమై! మరింత ఉన్నతమైన జీవితానికి ఉపయోగపడే సంస్కరణలకు నిబద్ధులమై! ఈ విశ్వానికి నిబద్ధులమై!

ఇది నన్ను ఠాగూర్ గీతాంజలి వైపు తీసుకెళ్లింది. 'నువ్వు' అంటే ఈ సృష్టిగా అర్థం చేసుకో:

> *నువ్వు నన్ను అనంతంగా మార్చావు... నువ్వు నాలో కొత్త జీవితాన్ని నింపావు...*
>
> *నీ చిరస్మరణీయ స్మృతితో నా ఈ చిన్ని హృదయం ఆనంద జలధిలో ఓలలాడి, అనిర్వచనీయమైన మాటలు పుట్టుకొస్తాయి...*
>
> *నా జీవితం యొక్క జీవితమా, నీ సజీవ స్పర్శ నా అవయవాలన్నిటి మీదా ఉందని గుర్తుంచుకుంటూ నా శరీరాన్ని నిరంతరం పవిత్రంగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తా...*
>
> *ఇప్పుడు నిశబ్దంగా కూర్చునే సమయం. నీతో పాటు ఎదురెదురుగా కూచుని, నన్ను ముంచెత్తే విరామంలో జీవిత అంకిత గానాన్ని ఆలపించే సమయం.*
>
> *నా జీవితాన్ని ఉన్నదున్నట్టుగా స్వీకరించనివ్వు. ఒక వేణువుగా, నువ్వు నాలో సంగీతాన్ని నింపేందుకు...*
>
> *నా నిద్రను తాకే నీ శ్వాసను నేను ఎందుకు ఎప్పుడూ చూడలేకపోతున్నా?*
>
> *... నీ ప్రేమ నన్ను స్వేచ్ఛగా ఉంచుతుంది.*
>
> *ఎక్కడైతే ఆలోచనలు స్వేచ్ఛగా ప్రవహిస్తాయో, ఎక్కడ తల నిటారుగా నిలుస్తుందో... నా దేశం ఆ వైపుగా సాగనీ.*
>
> *.......నా శక్తిని నీకు ప్రేమతో సమర్పించేందుకు అవసరమైన బలాన్నివ్వు.*
>
> *......నీ ప్రేమ దానికదే నువ్వు ప్రేమించేవారి ప్రేమలో కోల్పోతుంది.*
>
> *.....లోలోపల కనిపించనిదేదో నా అంతరాత్మను స్పర్శతో మేల్కొలుపుతుంది.*
>
> *...... నేను త్వరపడతాను... కానీ ఇంకా సమయముందని తెలుస్తుంది.*
>
> *......నా మొత్తం శరీరం, అంగాలన్నీ స్పర్శకు అతీతుడైన అతని స్పర్శతో పులకితమవుతాయి.*
>
> *.....భిన్నమైన రాగాలు కలిసిన నా పాటలన్నీ ఒకటిగా కలిసిపోయి నిశబ్ద నిశీధిలోకి ప్రవహించనీ.*

ఇదే **గీతాంజలియోగం.**

మనం అక్కడికి చేరుకోగలమా? **ఆత్మయోగను అనుసరిస్తే అది సాధ్యమే.** మనం ప్రేమిస్తూ ఉంటే! మనం ఈ సృష్టిని ప్రేమిస్తే! ప్రేమించడాన్ని అలవాటుగా చేసుకుంటే! ఆ అలవాటును కొనసాగిస్తే! ఈ సృష్టిలో ఐక్యం కావాలంటే ప్రేమే నిశ్చితమైన మార్గమని కృష్ణుడు అంటాడు.

మా యోగ ప్రపంచంలోకి రండి. కోపరాహిత్యం ద్వారా కోపాన్ని జయించేందుకు. స్వేచ్ఛానందమయ విశ్వప్రవాహం వైపుకు మళ్లేందుకు **– మానసయోగసిద్ధి** వైపుకు. అందుకు మీరెన్నడూ చింతించరు.

**–జి. మురళీధర్** ✸




అక్షర లైవ్లీహుడ్స్ ప్రైవేట్ లి॥ జీవనోపాధులు మరియు అభివృద్ధి రంగంలో 6 నెలల ఇంటర్న్‌షిప్‌ల కోసం ఆహ్వానిస్తుంది. ఆసక్తిగల అభ్యర్థులు మీ CVలను పంపించగలరు.

ఈ మెయిల్: laxman26@gmail.com

aksharakriti@gmail.com, jeevanopadhulu@gmail.com



జీవనోపాధులు